జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి | సోమవారం 30 జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 273 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# 2029 ఎన్నికలే నా టార్గెట్

- పనితీరు బాగా లేకుంటే గుడ్‌బై చెప్పేస్తా
- వైకాపా హయాంలో రాష్ట్రం ధ్వంసమైంది
- ఐదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించారు
- తెదేపా, జనసేన, భాజపా ఎప్పటికప్పుడు సమన్వయంతో ముందుకెళ్తున్నాయి
- ప్రజలకు అందుబాటులో ఉండాలి
- ఆగస్టు 15 నుంచి వాట్సప్ గవర్నెన్స్‌లో 703 సేవలు
- రాజకీయాల్లోకి ఆర్థిక ఉగ్రవాదులు వస్తున్నారు




**అమరావతి**

వైకాపా హయాంలో రాష్ట్రం ధ్వంసమైందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. ఐదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించారని విమర్శించారు. తెదేపా, జనసేన, భాజపా ఎప్పటికప్పుడు సమన్వయంతో ముందుకెళ్తున్నాయన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు ఆయన దిశానిర్దేశం చేశారు. పనితీరు బాగా లేకుంటే గుడ్‌బై చెప్పేస్తానని తేల్చిచెప్పారు. "రాష్ట్ర విభజన వేళ అనేక సమస్యలు వచ్చినా నిలదొక్కుకున్నాం. వైకాపా పాలనతో - మిగతా2లో



## రెండు మూడు నెలల్లో శివకుమార్ సీఎం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు
- కాంగ్రెస్ హైకమాండ్‌కు ఇక్కడి పరిస్థితి గురించి తెలుసు
- ఆయనకు అవకాశం ఇవ్వడానికి సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటుంది



## 'ఉచిత ల్యాప్‌టాప్' పేరిట కొత్త మోసం.. జాగ్రత్త

- కేంద్రం హెచ్చరిక
- ప్రజలకు ఆశల్ని కల్పించేలా సైబర్ మాయా వలను విసిరి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసేందుకు కొత్త పన్నాగాలు
- తాజాగా దేశంలో విద్యార్థులందరికీ కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ల్యాప్‌టాప్‌లను అందిస్తున్నట్లు మెసేజ్‌లు



## 90 డిగ్రీల వంతెన.. ఏడుగురు ఇంజినీర్ల సస్పెన్షన్

- ఆ వంతెన 90 డిగ్రీల మలుపుతో నిర్మించడమే అందుకు కారణం
- దీనికి సంబంధించి మీడియాలో అనేక కథనాలు
- ఇలాంటి డిజైన్‌లను రూపొందించడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని తీవ్ర విమర్శలు



## అమాత్యా మేలుకో.. పప్పూ నిద్ర వదులు

- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి..
- ఏపీ విద్యావ్యవస్థలో నెలకొన్న దారుణ పరిస్థితులకు మరో నిదర్శనం
- 'రాష్ట్రంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందనడానికి ఏపీఈసెట్ అడ్మిషన్లే పెద్ద ఉదాహరణ
- ఈసెట్ రిజల్ట్స్ వచ్చి దాదాపు 45 రోజులు అవుతున్నా ఇప్పటికీ కౌన్సిలింగ్ ప్రారంభం కాలేదు


## కార్యకర్తల కష్టం ఉంది.. వారికి అన్ని విధాల అండగా ఉండాలి



- మనం అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే వ్యవహరించాలి
- 151 సీట్లు 11 అయ్యాయంటే వారి అహంకారమే కారణం
- పద్ధతి ప్రకారం ఇచ్చిన ప్రతి హామీ పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం
- సీనియర్లు పార్టీకి కాపలా కాశారు.

**అమరావతి**

మంగళగిరిః "సుపరిపాలనలో- తొలి అడుగు" కార్యక్రమాన్ని నెల రోజుల పాటు ఇంటింటికీ తీసుకెళ్లి విజయవంతం చేయాలని విద్య, ఐటీ శాఖల మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం, పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చించేందుకు మంగళగిరిలోని జాతీయ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి లోకేష్ ప్రసంగించారు. - మిగతా3లో





## మార్స్‌పై నీటి జాడలు!

- కీలక సమాచారం వెల్లడించిన నాసా క్యూరియాసిటీ రోవర్!
- మార్స్‌పై సైతం శాస్త్రవేత్తలో పరిశోధనలు చేపడుతున్న విషయం తెలిసిందే.
- నాసా క్యూరియాసిటీ రోవర్ తాజాగా మార్స్‌పై ఓ రహస్య ప్రాంతంలో తవ్వకాలు
- బృహస్పతి ఉపగ్రహమైన గానిమీడ్ భూగర్భంలో సముద్రం ఉండే అవకాశం ఉందని అంచనా

## కరేడు గ్రామ ప్రజలపై పోలీసుల నిర్బంధాన్ని ఖండిస్తున్నాం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ



**విజయవాడ**

నెల్లూరు జిల్లా, ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో బలవంతపు సేకరణను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసన తెలిపిన కరేడు గ్రామ ప్రజలపై పోలీసుల నిర్బంధం, అరెస్టులను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ నేడు ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు కె రామకృష్ణ నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. నెల్లూరు జిల్లా, ఉలవపాడు మండలం, కరేడు గ్రామంలో షిర్డిసాయి అనుబంధ ఇండోసోల్ కంపెనీకి 8458 ఎకరాల భూమిని అప్పనంగా అప్పగించేందుకు చేస్తున్న భూసేకరణకు వ్యతిరేకంగా, బలవంతపు సేకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ భూ పోరాట సాధన కమిటీ ఆధ్వర్యాన శాంతియుతంగా ఆందోళన చేపట్టిన గ్రామ ప్రజలపై పోలీసులు అత్యంత నిర్బంధంగా వ్యవహరించి, అరెస్టులకు - మిగతా3లో



## హై లెవల్ సరే... కేడర్ సంగతేంటీ

- కూటమిని ఎవరూ విడదీయలేరంటున్నారు.
- తమ మిత్రత్వాన్ని చెడగొట్టే పనిచేయలేరని అంటున్నారు.
- 2024లో జరిగిన ఎన్నికల్లోనే వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయంటే వచ్చే ఎన్నికల్లో విడిపోతే పడిపోక తప్పదని ముగ్గురికీ తెలుసు.
- తాము ముగ్గురం కలసి ఉంటే విజయం మరొసారి ఖాయమన్న విశ్వాసం ముగ్గురిలోనూ కనపడుతుంది
- అందుకే చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు ఇద్దరూ మరొకసారి కలిసే పోటీ చేస్తామని చెబుతుండం, జగన్ అధికారంలోకి రానివ్వబోమని చెబుతుండటాన్ని అర్థం చేసుకోవచ్చు.

**కాకినాడ**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ మధ్య తరచూ ఒక వ్యాఖ్య చేస్తున్నారు. కూటమిని ఎవరూ విడదీయలే రంటున్నారు. తమ మిత్రత్వాన్ని చెడగొట్టే పనిచేయలేరని అంటున్నారు. కరెక్టే.. టీడీపీ, జనసేన, బీజేపీ 2029 ఎన్నికల్లో కూడా కలసి పనిచేస్తాయి. అందులో ఎవరికీ పెద్దగా సందేహం లేదు. ఎందుకంటే 2024లో జరిగిన ఎన్నికల్లోనే వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయంటే వచ్చే ఎన్నికల్లో విడిపోతే పడిపోక తప్పదని ముగ్గురికీ తెలుసు. చంద్రబాబు నాయుడు కానీ, నరేంద్ర మోదీ కావచ్చు.. పవన్ కల్యాణ్ అనుకోవచ్చు. తాము ముగ్గురం కలసి ఉంటే విజయం మరొసారి ఖాయమన్న విశ్వాసం ముగ్గురిలోనూ కనపడుతుంది. అందుకే చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు ఇద్దరూ మరొకసారి కలిసే పోటీ చేస్తామని చెబుతుండం, జగన్ - మిగతా3లో

## చంద్రబాబు సమర్థత కారణంగానే ఆర్థిక వ్యవస్థ గాడిన పడుతోంది

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం
- గత ప్రభుత్వ ఆర్థిక విధానాలపై మంత్రులు, నేతల తీవ్ర విమర్శలు
- కొన్ని దశాబ్దాల పాటు పార్టీ అధికారంలో ఉండేలా పనిచేయాలని శ్రేణులకు పిలుపు
- అమరావతి, పోలవరం పూర్తికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందని వెల్లడి
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, వారి సమస్యలు పరిష్కరించాలని సూచన
- రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన, పారిశ్రామిక అభివృద్ధే లక్ష్యం






**అమరావతి**

2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన అఖండ విజయాన్ని నిలబెట్టుకుని, కొన్ని దశాబ్దాల పాటు పార్టీని అధికారంలో ఉంచడమే లక్ష్యంగా పనిచేయాలని తెలుగుదేశం పార్టీ నేతలు పిలుపునిచ్చారు. సుపరిపాలన అందించడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వ పథకాల గురించి వివరించాలని దిశానిర్దేశం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో - మిగతా3లో

# మార్స్‌పై నీటి జాడలు!

ఈ అనంత విశ్వంలో ఎన్నో రహస్యాలున్నాయి. భూమిని పోలిన గ్రహాలతో పాటు శాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతున్నారు. ఈ క్రమంలో ఎన్నో మిస్టరీలను ఛేదించారు. మార్స్‌పై సైతం శాస్త్రవేత్తలో పరిశోధనలు చేపడుతున్న విషయం తెలిసిందే. మార్స్‌పై జీవం ఉన్నదా? అనే కోణంలో పరిశోధనలు సాగుతుండగా.. ఈ దిశగా కీలక పురోగతి చోటు చేసుకున్నది. నాసా క్యూరియాసిటీ రోవర్ తాజాగా మార్స్‌పై ఓ రహస్య ప్రాంతంలో తవ్వకాలు చేపట్టింది. ఈ ప్రాంతంలో అక్కడ భూగర్భంలో నీరు చాలాకాలం పాటు క్రియాశీలంగా ఉన్నట్లు ఆధారాలు లభించాయి. ఇది మార్స్ వాతావరణ చరిత్రను తిరగరాసే అవకాశం ఉన్నది.

నాసాకు చెందిన క్యూరియాసిటీ రోవర్ ప్రస్తుతం మౌంట్ షార్ప్ భాగంలోని బాక్స్‌వర్క్ ప్రాంతాన్ని పరిశీలిస్తోంది. ఇది మార్స్ ఉపరితలంపై 12 మైళ్ల పొడవున విస్తరించి ఉంది. ఇప్పటి వరకు ఇది కేవలం ఉపగ్రహాల ద్వారా మాత్రమే గమనించిన ఈ ప్రాంతానికి తొలిసారిగా రోవర్ చేరుకుంది. ఇక్కడి రాళ్లలో రాళ్లలో మెగ్నీషియం సల్ఫేట్, కాల్షియం సల్ఫేట్ వంటి ఉప్పు ఖనిజాలు అధికంగా ఉన్నట్లు గుర్తించింది. ఇవి సాధారణంగా నీరు ఆవిరైపోయిన తర్వాతే ఏర్పడుతాయి. దాంతో అక్కడ గతంలో నీరు ఉందని.. ఆ తర్వాత వాతావరణంలోని మార్పులతో ఎండిపోయి ఎడారిని తలపిస్తున్నట్లుగా సూచిస్తున్నది. కేవలం మట్టి, ఖనిజాలే కాకుండా రాళ్లలో మినరల్ వీన్స్‌ని సైతం గుర్తించారు. నీరు చాలా కాలం పాటు భూగర్భంగా ప్రవహించి ఉండే అవకాశం ఉందని తెలుస్తున్నది. ఇది నిజమైతే, మార్స్‌పై జీవనానికి అనువైన వాతావరణం భావించిన దానికంటే ఎక్కువ కాలం పాటు కొనసాగినట్లుగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం రోవర్




రాళ్లను తవ్వి నమూనాలను సేకరిస్తోంది.

వాటిని విశ్లేషించగా మార్స్ జలరాశులకు సంబంధించిన చరిత్ర, గ్రహ నిర్మాణ పరిణామాలపై కీలక సమాచారం లభించే అవకాశం ఉంది. మార్స్‌తో పాటు ఇతర గ్రహాలు, పలు గ్రహాల ఉపగ్రహాల్లోనూ నీటి ఉనికిని గుర్తించారు. భూమి ఉపగ్రహమైన చంద్రుడి ఉపరితలంపై 2009లో భారత్ చేపట్టిన చంద్రయాన్-1 మిషన్ ద్వారా దక్షిణ ధ్రువ ప్రాంతంలో నీటి జాడలను గుర్తించారు. అలాగే, జూపిటర్ ఉపగ్రహమైన యూరోపాలోనూ మంచుతో కప్పిన ఉపరితలంలోని లోతుల్లో భారీ జలరాశులు ఉన్నట్లు శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. బృహస్పతి ఉపగ్రహమైన గానిమీడ్ భూగర్భంలో సముద్రం ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. శని ఉపగ్రమైన ఎన్సెలడస్ ఉపరితలంలో నీరు మంచురూపంలో ఉందని అంచనా. టైటాన్‌లో మీథేన్, ఇథేన్ నిండిన ఉపగ్రహం.. ఉపరితంలో నీటి సముద్రం ఉండవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు.

# తెలంగాణను మెచ్చుకున్న ప్రధాని మోదీ..ఎందుకంటే..


**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ ప్రతీనెలా నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమంలో ఈరోజు (జూన్ 29) పలు అంశాలను ప్రస్తావించారు. భారతదేశాన్ని ట్రకోమా(కంటి వ్యాధి) నుండి విముక్తి పొందిన దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందని ప్రధాని పేర్కొన్నారు. ఇది దేశంలోని ఆరోగ్య కార్యకర్తలు సాధించిన విజయమని, 'జల్ జీవన్' మిషన్ దీనికి దోహదపడిందని ప్రధాని వివరించారు. జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారని, ముఖ్యంగా తెలంగాణలో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమంలో మూడువేల మంది దివ్యాంగులు పాల్గొనడం విశేషమన్నారు. యోగా ఎంత శక్తివంతమైన సాధనంగా ఉంటుందో వారు చూపించారన్నారు. ఢిల్లీ ప్రజలు నది ఒడ్డున యోగా చేశారని, ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన చీనాబ్ వద్ద కూడా యోగా కార్యక్రమాలు జరిగాయన్నారు. న్యూయార్క్, లండన్, టోక్యో, పారిస్ తదితర ప్రాంతాల్లో యోగా వేడుకలు



జరిగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కైలాశ్-మానసరోవర్ యాత్ర చాలా కాలం తర్వాత తిరిగి ప్రారంభమైందని, జూలై మూడు నుండి అమర్‌నాథ్ యాత్ర కూడా ప్రారంభం కానున్నదన్నారు. మరోవైపు మన దేశం ఆరోగ్య రంగంలోనూ విజయం సాధించిందని, భారత్ ట్రాకోమా రహిత దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందన్నారు. భారతదేశంలోని 64 శాతం జనాభాకు సామాజిక భద్రత అందుబాటులో ఉందంటూ అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ) ఒక నివేదికను విడుదల చేసిందన్నారు. దేశంలో దాదాపు 95 కోట్ల మంది సామాజిక భద్రతా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాటి అత్యవసర పరిస్థితి చీకటి రోజులను కూడా గుర్తుచేసుకున్నారు. ఆనాటి సమయంలో భావ ప్రకటనా స్వేచ్ఛను రద్దు చేశారన్నారు. అయితే చివరకు వివిధ పోరాటాలతో ప్రజలు గెలిచారని, ఫలితంగా అత్యవసర పరిస్థితిని ఎత్తివేశారన్నారు. ఆ సమయంలో ధైర్యంగా ముందుకొచ్చి పోరాడిన వారిని మనం గుర్తుంచుకోవాలన్నారు. కాగా మేఘాలయకు చెందిన ఎరి సిల్క్ ఇటీవలే జీఐ ట్యాగ్‌ను పొందిందని, ఎరి సిల్క్‌ను 'అహింసా సిల్క్' అని కూడా పిలుస్తారన్నారు. చివరిగా ప్రధాని మోదీ భారత అంతరిక్ష మిషన్ గురించి కూడా మాట్లాడారు. వ్యోమగామి శుభాన్షు శుక్లాను అభినందించారు.

# ఇజ్రాయెల్‌పై అనుమానం.. బదులిచ్చేందుకు సిద్ధం


**టెహ్రాన్:** కాల్పుల విరమణ ఒప్పందం పాటించడంలో ఇజ్రాయెల్‌నిబద్ధతపై పలు అనుమానాలు ఉన్నట్లు ఇరాన్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అబ్దుల్ రహీం మౌసావి తెలిపారు. ఒకవేళ శత్రుదేశం ఒప్పందాన్ని ఉల్లంఘించి మరోసారి దాడులు చేసినా.. బదులిచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. సౌదీ అరేబియా రక్షణశాఖ మంత్రి ప్రిన్స్ ఖలీద్ బిన్ సల్మాన్‌తో ఆదివారం జరిగిన భేటీ సందర్భంగా మౌసావి ఈ వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణ షరతులకు ఇజ్రాయెల్ కట్టుబడి ఉంటుందా? లేదా? అన్నదానిపై మాకు చాలా సందేహాలున్నాయి. అందుకే మేం అప్రమత్తంగా ఉన్నాం. ఒకవేళ శత్రుదేశం మరోసారి దాడులు చేస్తే.. ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించం. కచ్చితంగా బదులిస్తాం" అని మౌసావి అన్నారు. ఇరాన్ ఇప్పటి వరకు యుద్ధం ప్రారంభించలేదని, కేవలం ఇజ్రాయెల్ దాడులకు పూర్తి



స్థాయిలో ప్రతిస్పందించిందని తెలిపారు. ఈ మేరకు ఇరాన్ అధికారిక మీడియా సంస్థ తస్నిమ్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు ప్రకటించిన 6 రోజుల తర్వాత ఇరాన్ టాప్ మిలిటరీ కమాండర్ ఈ విధంగా స్పందించడం గమనార్హం. ఇరాన్‌లోని అణుస్థావరాలే లక్ష్యంగా జూన్ 13 నుంచి ఇజ్రాయెల్ గగనతల దాడులకు దిగిన సంగతి తెలిసిందే. అక్కడికి 12 రోజుల తర్వాత అమెరికా మధ్యవర్తిత్వంతో ఆ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయినప్పటికీ, రెండు దేశాలూ గుంభనంగా వ్యవహరిస్తున్నాయి. శత్రుదేశం కదలికలపై దృష్టి పెట్టాయి. ప్రతిదాడులు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి.

# బీహార్‌లో ప్లాన్ మార్చిన ఎంఐఎం ఒవైసీ..
# బీజేపీ ఓటమే టార్గెట్‌గా..

**పాట్నా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మరోసారి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చేందుకు ప్లాన్ చేస్తుండగా.. ప్రతిపక్ష కూటమి ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. ఈ నేపథ్యంలో ఎంఐఎం అధినేత ఒవైసీ, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయే కూటమి ఓడించడమే తమ ముందున్న లక్ష్యమని ఒవైసీ చెప్పుకొచ్చారు. ఎంపీ, ఎంఐఎం అధినేత ఒవైసీ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రాకుండా నిరోధించేందుకు ప్రతిపక్ష మహాఘటబంధన్‌తో ఎంఐఎం కలిసి పనిచేయాలని నిర్ణయించింది. మహాఘటబంధన్ నాయకులతో సంప్రదింపులు జరిగాయి. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. మా పార్టీ బీహార్ చీఫ్ అఖ్తరుల్ ఇమాన్, కాంగ్రెస్, ఆర్జేడీ, ఇతరులతో కూడిన మహాఘటబంధన్ నాయకులను సంప్రదించారు. బీహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని మేం కోరుకోవడం లేదు. ఇప్పుడు బీహార్‌లో ఎన్డీఏ



తిరిగి అధికారంలోకి రావాలా? వద్దా? అనేది ఈ రాజకీయ పార్టీలపైనే ఆధారపడి ఉంది. బీహార్‌లోని సీమాంచల్ ప్రాంతంలో ఎంఐఎం బలమైన ఉనికిని కలిగి ఉంది. గత ఎన్నికల్లో ఐదుగురు ఎమ్మెల్యేలు గెలిచారు. తర్వాత వారిలో నలుగురు ఆర్జేడీలో చేరడంతో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. మా పార్టీ సీమాంచల్ నుంచే కాకుండా బయట కూడా అభ్యర్థులను నిలబెడుతుంది. ఒకవేళ వారు (మహాఘట్ బంధన్) తమతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా లేకుంటే.. ప్రతీ స్థానంలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో ఓటర్ల జాబితాపై ఒవైసీ సంచలన ఆరోపణలు చేశారు. ఓటర్ల జాబితాలో "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్"ను వ్యతిరేకిస్తూ ఒవైసీ భారత ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఒవైసీ..'ఇది చట్టబద్ధంగా ప్రశ్నార్థకమైన చర్య. ఇది రాబోయే ఎన్నికలలో నిజమైన ఓటర్లకు స్వరం లేకుండా చేస్తుంది. ఓటరు జాబితాలో నమోదు కావడానికి, ప్రతి పౌరుడు ఇప్పుడు వారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో నిరూపించే పత్రాలను మాత్రమే కాకుండా, వారి తల్లిదండ్రులు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో కూడా చూపించాల్సి ఉంటుంది. దీంతో, ఓటర్లకు తీవ్రమైన నష్టం జరిగే అవకాశం ఉంది. ఇది వారి రాజ్యాంగ హక్కులను కాలరాస్తుంది' అని తెలిపారు.

## రెండు మూడు నెలల్లో శివకుమార్ సీఎం




**బెంగళూరు:** కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో త్వరలో మార్పులు జరుగనున్నట్లు ఆ పార్టీ ఎమ్మెల్యే తెలిపారు. రెండు మూడు నెలల్లో డీకే శివకుమార్ సీఎం అవుతారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్‌ఏ ఇక్బాల్ హుస్సేన్ ఆదివారం రామనగరంలో మీడియతో మాట్లాడారు. ఈ ఏడాది చివర్లో కర్ణాటక ప్రభుత్వంలో నాయకత్వం మార్పు గురించి వస్తున్న ఊహాగానాలపై ఆయన స్పందించారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ రెండు, మూడు నెలల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందని తెలిపారు. కాంగ్రెస్ హైకమాండ్‌కు ఇక్కడి పరిస్థితి గురించి తెలుసని, ఆయనకు అవకాశం ఇవ్వడానికి సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. కాగా, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కూడా అయిన డీకే శివకుమార్ శ్రమ, కార్యాచరణ, వ్యూహాలు కారణమన్నది అందరికీ తెలుసని ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ గుర్తు చేశారు. శివకుమార్ సీఎం అవుతారా అని అడిగిన ప్రశ్నకు ఆయన సూటిగా సమాధానమిచ్చారు. 'అవును, నేను చెబుతున్నా. విప్లవాత్మక రాజకీయ పరిణామాల కోసం కొంతమంది నాయకులు సూచిస్తున్న తేదీ సెప్టెంబర్ తర్వాత జరుగుతుంది. వారు మాట్లాడుతున్నది ఇదే. రెండు మూడు నెలల్లో నిర్ణయం తీసుకుంటారు. డొంక తిరుగుడు కాకుండా నేను నేరుగా చెబుతున్నా' అని అన్నారు.

## హలో.. లంచం త్వరగా ఇచ్చేయాలి



**దొడ్డబళ్లాపురం(కర్ణాటక):** స్టాఫ్ నర్స్ కాంట్రాక్ట్ రెన్యూవల్ చేయడానికి లంచం డిమాండ్ చేసిన డాక్టర్ ఆడియో ఒకటి వైరల్‌గా మారిన ఘటన చిత్రదుర్గ జిల్లా హిరియూరు తాలూకా జవగొండనహళ్లిలో వెలుగు చూసింది. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండేళ్లుగా పని చేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ రెన్యూవల్ కోసం అక్కడి వైద్యుడు డాక్టర్ క్రిష్ణను కోరగా రూ.5వేలు లంచం అడిగాడు. డబ్బు ఇవ్వకపోతే రేటు రూ.10వేలు అవుతుందని, ఇంకా లేట్ చేస్తే రూ.15వేలు అవుతుందని, ఎవరికి చెపుకున్నా తాను సంతకం పెట్టబోనని నర్స్‌ను హెచ్చరించాడు. ఈమేరకు ఆడియో లీక్ అయ్యి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది.

## 'ఉచిత ల్యాప్‌టాప్' పేరిట కొత్త మోసం.. జాగ్రత్త



**ఇంటర్నెట్ డెస్క్:** అమాయకులే లక్ష్యంగా సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. ప్రజలకు ఆశల్ని కల్పించేలా సైబర్ మాయా వలను విసిరి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసేందుకు కొత్త పన్నాగాలు రచిస్తున్నారు. తాజాగా దేశంలో విద్యార్థులందరికీ కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ల్యాప్‌టాప్‌లను అందిస్తున్నట్లు పేర్కొంటూ వాట్సప్‌లో వారు మెసేజ్‌లు పంపడంపై కేంద్రం అప్రమత్తమైంది. ప్రభుత్వం ఎలాంటి ఉచిత ల్యాప్‌టాప్‌లూ ఇవ్వడంలేదని స్పష్టం చేస్తూ పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. "కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లను అందించడం ద్వారా విద్యలో డిజిటలైజేషన్‌ను ప్రోత్సహిస్తోంది. అందువల్ల మీరు కేంద్ర ప్రభుత్వ ఉచిత ల్యాప్‌టాప్ పథకం కింద ఉచిత ల్యాప్‌టాప్ పొందాలనుకుంటే.. అధికారిక సైట్‌ను సందర్శించి మీ అర్హతను చెక్ చేసుకోచ్చు" అని పేర్కొంటూ సైబర్ కేటుగాళ్లు పంపిన మెసేజ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం కోరింది. ఈ సందేశం నకిలీది, పూర్తిగా మోసపూరితమైనదని ప్రకటించింది. ఇలాంటి అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయొద్దని కోరింది. ఎప్పుడైనా అధికారిక వర్గాల ద్వారా సమాచారాన్ని వెరిఫై చేసుకోవాలని కేంద్రం సూచించింది.

## 90 డిగ్రీల వంతెన.. ఏడుగురు ఇంజినీర్ల సస్పెన్షన్



**ఇంటర్నెట్ డెస్క్:** మధ్యప్రదేశ్‌లో ఇటీవల నిర్మించిన ఓ రైల్వే వంతెన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఆ వంతెన 90 డిగ్రీల మలుపుతో నిర్మించడమే అందుకు కారణం. దీనికి సంబంధించి మీడియాలో అనేక కథనాలు రావడంతోపాటు సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరిగింది. ఇలాంటి డిజైన్‌లను రూపొందించడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం తాజాగా ఏడుగురు ఇంజినీర్లపై సస్పెన్షన్ వేటు విధించింది. మరో విశ్రాంత చీఫ్ ఇంజినీర్‌పై శాఖాపరమైన విచారణకు ఆదేశించింది. "ఐష్‌బాగ్‌లో ఆర్‌వోబీ నిర్మాణంలో తీవ్ర నిర్లక్ష్యంపై దర్యాప్తునకు ఆదేశించా. నివేదిక ఆధారంగా ఎనిమిది మంది పీడబ్ల్యూడీ ఇంజినీర్లపై చర్యలు తీసుకున్నా. ఇందులో ఏడుగురు ఇంజినీర్లపై తక్షణమే సస్పెన్షన్ విధించా. నిర్మాణ ఏజెన్సీ, డిజైన్ రూపొందించిన కన్సల్టెంట్‌లను బ్లాక్‌లిస్టులో చేర్చాం. ఆర్వోబీ పునరుద్ధరణ కోసం ఓ కమిటీని ఏర్పాటు చేశాం" అని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వెల్లడించారు. రాజధాని భోపాల్‌లో ఐష్‌బాగ్ వద్ద రూ.18 కోట్లతో ఇటీవల కొత్తగా ఓ రైల్వే వంతెన నిర్మించారు. అయితే, అది 90 డిగ్రీల మలుపు కలిగి ఉండటం తీవ్ర విమర్శలకు దారితీసింది. నిర్మాణ సంస్థ మాత్రం ఆ డిజైన్‌ను సమర్థించుకుంది. సమీపంలో మెట్రో రైల్ స్టేషన్, భూమి కొరత దృష్ట్యా ఇలా నిర్మించడం తప్పితే మరో మార్గం లేదని వివరణ ఇచ్చింది. కొంచెం అదనపు భూమి అందుబాటులో ఉంటే ఆ మార్గం సవ్యంగానే ఉండేదని చెప్పింది. అయినప్పటికీ తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

# 2029 ఎన్నికలే నా టార్గెట్

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రం ధ్వంసమైంది. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని తీసుకెళ్తామని ప్రజలకు చెప్పాం. వారు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నారు. ఐదేళ్లలో మనం ఏం చేయాలనేదానిపై ఇప్పటికే చర్చించాం. ఇచ్చిన మాట ప్రకారం సుపరిపాలనలో తొలి అడుగు వేశాం. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ప్రజల ఆకాంక్షలను మనం నెరవేర్చాలి. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి.. అది మన బాధ్యత. వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. భవిష్యత్తులో ఏం చేస్తామో స్పష్టంగా చెప్పాలి. ఎన్నికల్లో దామాషా ప్రకారం అందరికీ న్యాయం చేశాం. సంక్షేమం అంటే ఏంటో చూపించిన పార్టీ మనది. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకుని పరిపాలన చేశాం. చేసిన పనిని ప్రజలకు చెప్పడం ముఖ్యం. 2014-19 మధ్య చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోయాం. సుస్థిర పాలన ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది.

**ఆగస్టు 15 నుంచి వాట్సప్ గవర్నెన్స్‌లో 703 సేవలు**

బ్లాక్ మెయిల్ రాజకీయాలు మనం ఎప్పుడూ చేయం. కేంద్రం మనకు బాగా సాయం చేస్తోంది. సమస్యలన్నీ పరిష్కారం అయ్యాయని చెప్పడం లేదు. ఇంకా చాలా పరిష్కరించాలి.. అదే మన లక్ష్యం. సేవ, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యమివ్వాలి. ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లు పెంచి ఇస్తున్నాం. పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చి రైతులను ఆదుకుంటున్నాం. ప్రతి రైతుకూ రూ.20వేల సాయం చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభిస్తాం. అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్లు మంజూరు చేశాం. రాజధాని ప్రాంతంలో పనులను పట్టాలెక్కించాం. పోలవరానికి రూ.12,500 కోట్లు కేంద్రం ఇచ్చింది. రాబోయే ఏడాదిన్నరలో ఆ ప్రాజెక్టును పూర్తిచేస్తాం. ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 నాటికి జాతికి అంకితం చేస్తాం. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి రూ.11,400 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. మరో నాలుగైదు నెలల్లో అది లాభాల బాట పడుతుంది. క్రిష్ సిటీలో పనులు ప్రారంభయ్యాయి. ఐటీ విప్లవాన్ని అందిపుచ్చుకున్నాం. వాట్సప్ గవర్నెన్స్‌తో సుమారు 500 సేవలు ఆన్‌లైన్‌లో అందిస్తున్నాం. ఆగస్టు 15 నాటికి 703 సేవలు ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. దీనివల్ల అవినీతి తగ్గుతుంది. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పాలన అందించే అవకాశం ఉంటుంది. పాలసీలు ఎంత మంచివైనా అమలు చేయడంలో చిత్తశుద్ధి ఉండాలి. రాష్ట్రానికి అనేక పెద్ద కంపెనీలు వస్తున్నాయి. రాష్ట్రాన్ని 5 జోన్లుగా విభజించి అభివృద్ధి ప్రణాళిక తయారు చేస్తున్నాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి శ్రీకారం చుట్టాం. రాజకీయాల్లోకి ఆర్థిక ఉగ్రవాదులు వస్తున్నారు.. జాగ్రత్త





భవిష్యత్తుపై ప్రజలకు నమ్మకం కలిగించే బాధ్యత మనపై ఉంది. ప్రజాసేవ చేసే కుటుంబాలను ప్రోత్సహిస్తున్నాం. నిత్యం ప్రజల మధ్య ఉంటేనే సాయం చేయగలం.. లేకుంటే ఏమీ చేయలేం. చిన్నచిన్న పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుందాం. మన ప్రవర్తన, అలవాట్లలో తప్పులుంటే మార్చుకుందాం. కొందరు ఎమ్మెల్యేలను పిలిచి వ్యక్తిగతంగా మాట్లాడుతున్నా. మొహమాటం లేదు.. వారి తప్పులు స్పష్టంగా చెబుతున్నా. రాజకీయాల్లోకి ఆర్థిక ఉగ్రవాదులు వస్తున్నారు.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. వివేకాను దారుణంగా చంపేసి అంత్యక్రియలు చేసేందుకు సిద్ధమయ్యారు. నిందితులను అప్పుడే అరెస్ట్ చేసుంటే ఫలితాలు మరోలా ఉండేవి. కోడికత్తి, గులకరాయి డ్రామాలు చూశాం. ఎక్కడ ఏ చిన్న ఘటన జరిగినా రాజకీయాలు చేస్తున్నారు. గంజాయి బ్యాచ్, రౌడీషీటర్లను ఎవరైనా పరామర్శిస్తారా? జగన్ సత్తెనపల్లి పర్యటనలో కారు కింద వ్యక్తి పడినా కనీసం పట్టించుకోలేదు. తప్పులు చేస్తే ఆధారాలు చూపిస్తాం.. కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలకు భద్రత కల్పించడమే మన ప్రథమ కర్తవ్యం.

2029 ఎన్నికలే నా టార్గెట్

రోడ్డు ప్రమాదంలో పాస్టర్ చనిపోతే మనమే కారణమన్నారు. నిజం గడప దాటేసరికి అబద్ధం ఊరంతా చుట్టి వస్తుందని గ్రహించాలి. ప్రజలకు వాస్తవాలు చెప్పడంతో నేతలంతా ముందుండాలి. సోషల్ మీడియా యుగంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. అక్కడ దారుణంగా వ్యక్తిత్వ హననం చేస్తున్నారు. 2029 ఎన్నికలే నా టార్గెట్. పనితీరు బాగా లేకుంటే మొహమాటం లేకుండా గుడ్‌బై చెప్పేస్తా. వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు కౌంట్‌డౌన్ పెట్టుకుని పనిచేస్తున్నాం. ఏళ్లు.. నెలలు.. రోజులు.. గంటలు కూడా లెక్కిస్తున్నా. తానా, ఆటా అంటూ ఫారెన్ ట్రిప్పులు వద్దు. అలా వెళ్తే టాటా చెప్పేస్తా. ప్రజాప్రతినిధుల గ్రాఫ్ పెరుగుతుందా? తగ్గుతుందా? పరిశీలిస్తున్నా. మొదటి ఏడాది పాలన పూర్తయింది.. రెండో ఏడాది ప్రారంభైంది. నెల రోజులపాటు ప్రతి గడపకూ నేతలు వెళ్లాలి" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# కార్యకర్తల కష్టం ఉంది, వారికి అన్ని విధాల అండగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 2024 ఎన్నికల్లో మనం ఊహించని విధంగా 94 శాతం సీట్లను ప్రజలు గెలిపించారు. దీనికి ప్రధాన కారణం గత పాలకులకు ఉన్న అహంకారం, వారి పని విధానం. అందుకే మనల్ని పెద్దఎత్తున ఆశీర్వదిం చారు, దీవించారు, గెలిపించారు. ఈ గెలుపు వెనుక కార్యకర్తల కష్టం చాలా ఉంది. నేను యువగళం పాదయాత్ర ప్రారభించినప్పుడు %జఖదీ%- కబ్ సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు మన నాయకుడు చంద్రబాబు చెప్పారు. ఇప్పటికే గ్రామ పార్టీ ఉందని, ఫలితం ఉండదని నేను చెప్పాను. చేసి చూపిస్తామని, దాని వల్ల ఎలాంటి ఫలితాలు వస్తాయో కూడా చూస్తారని ఆనాడు చెప్పడం జరిగింది. క్లస్టర్, యూనిట్, బూత్ వ్యవస్థ వచ్చిన తర్వాతే మన బూత్ లు పటిష్టం అయ్యాయి. అనేక కార్యక్రమాలు మన చేయగలుగుతున్నాం. దీనిని మనం గుర్తు పెట్టుకోవాలి.

**151 సీట్లు 11 అయ్యాయంటే దానికి కారణం వారి అహంకారం**

గడిచిన ఐదేళ్ళలో ఇక్కడ ఉన్న నేతలందరిపైనా అప్పటి పాలకపక్షం కేసులు పెట్టింది. శనివారం వస్తే ఎవరి గోడ పగలకొడతారో, ఎవరి ఇల్లు కూల్చుతారో, ఎవరిని జైలుకు తీసుకెళతారో తెలియని పరిస్థితి. ఇవాళ సెల్యూట్ కొట్టే పోలీసులే మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేసులు పెట్టారు. ఇబ్బంది పెట్టారు. మన దేవాలయం లాంటి పార్టీ కార్యాలయంపై దాడిచేస్తే పట్టించుకోని పరిస్థితి. మనం అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే వ్యవహరించాలి. సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించాలి. మొన్న ప్రకాశం జిల్లాలో వీరయ్య చౌదరి కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లినప్పుడు పొగాకు రైతుల సమస్య ఉందని తెలుసుకున్నా. వెంటనే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గారితో పాటు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాం. ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు తెలుసుకోవాలి. వాటిని పరిష్కరించేందుకు కష్టపడాలి. ఈ రోజు నేను ఒక్క పెట్టుబడి తీసుకువచ్చేందుకే అహర్నిశలు కష్టపడుతున్నా. మన నియోజకవర్గ పనికోసం ఇంకెంత కష్టపడాలి? మంచి పనులు చేయాల్సిన బాధ్యత మనపై ఉంది. 151 సీట్లు 11 అయ్యాయంటే దానికి కారణం వారి అహంకారం. దీనిని అందరూ గుర్తుపెట్టుకోవాలి.

పద్ధతి ప్రకారం ఇచ్చిన ప్రతి హామీ పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం

సుపరిపాలనలో తొలి అడుగు వేశాం. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా కూడా తల్లికి వందనం అమలు చేశాం. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం. ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నాం. అన్నా క్యాంటీన్లు ప్రారంభించాం. ఆర్థిక వనరులు సమకూర్చుకుని, అహర్నిశలు కష్టపడి అద్భుతమైన కార్యక్రమాలు చేస్తున్నాం. అన్నీ చేశామని చెప్పడం లేదు. ప్రజల వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించాలి. పద్ధతి ప్రకారం ఇచ్చిన ప్రతి హామీ పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం.

కష్టపడిన కార్యకర్తలను మరువద్దని మిమ్మల్నందరినీ



కోరుతున్నా

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం, సంస్థాగత నిర్మాణంపై చర్చించేందుకు ఇక్కడ సమావేశమయ్యాం. 164 మంది ఎమ్మెల్యేల్లో 88 మంది మొదటిసారి గెలిచినవారు ఉన్నారు. మంత్రివర్గంలో ఉన్న 25 మందిలో 17 మంది మొదటిసారి గెలిచినవారు ఉన్నారు. ఇక్కడ ఉన్న వారిలో చాలా మంది ప్రతిపక్షంలో ఉండగా వేధింపులకు గురైనవారు ఉన్నారు. జైలుకు వెళ్లిన వారు ఉన్నారు. అక్రమ కేసులు నమోదైన వారు ఉన్నారు. కష్టపడిన కార్యకర్తలను మరువద్దని మిమ్మల్నందరినీ కోరుతున్నా. వారిని విస్మరించకుండా ఉండేందుకే పరిశీలకులను వేయడం జరిగింది. మంగళగిరి నియోజకవర్గంలో నియమించిన పరిశీలకుడిని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటున్నా.

**ప్రపంచం మొత్తం తిరిగినా వచ్చేది పవిత్ర దేవాలయంలా భావించే పార్టీ కార్యాలయానికే**

పార్టీనే సుప్రీం. దేశం మొత్తం తిరిగినా, ప్రపంచం మొత్తం తిరిగినా తిరిగి వచ్చేది పవిత్ర దేవాలయంలా భావించే పార్టీ కార్యాలయానికే. అందుకే ప్రతి జిల్లాలో, నియోజకవర్గంలో పార్టీ కార్యాలయం నిర్మించాలని చెప్పడం జరిగింది. దేశ స్థాయిలో బీజేపీకి తప్ప ఇంత పెద్ద కార్యాలయం మరే పార్టీకి లేదు. ఒక వ్యవస్థ మనం. ఎవరూ శాశ్వతం కాదు. మనం ఎక్కడ కూర్చోవాలే ప్రజలే నిర్ణయిస్తారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకోవాలి. ఇది చంద్రబాబు గారి ఆదేశాలు. ఏడాది హనీమూన్ అయిపోయింది.

**పార్టీ వ్యవస్థలో మహిళలను పెద్దఎత్తున భాగస్వాములను చేస్తాం**

మహిళలను ప్రోత్సహించేందుకు కబ్స్ లో కో కన్వీనర్ పదవి తీసుకువచ్చాం. పార్టీ వ్యవస్థలో మహిళలను పెద్దఎత్తున భాగస్వాములను చేస్తాం. కమిటీలు వేసేముందు స్థానిక నాయకత్వంతో మాట్లాడాలి. కేఎస్ఎస్ లు 90 శాతం పూర్తి చేశాం. బూత్ లు 82, యూనిట్ లు 80 శాతం, క్లస్టర్ 80శాతం పూర్తి చేయడం జరిగింది. అనుబంధ విభాగాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఆయా కమిటీల్లో పనిచేసే వారికి ప్రాధాన్యత ఇవ్వాలి. జులై 5 నాటికి కమిటీలన్నింటిని పూర్తి చేయాలి. పరిశీలకులకు కూడా బాధ్యత ఉంది. కుప్పంలో సంస్థాగత నిర్మాణం వల్లే చంద్రబాబు గారు వరుసగా విజయం సాధిస్తున్నారు. కచ్చితంగా పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలి. క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.

**సీనియర్లకు ఉన్న అనుభవం, యువతకు ఉన్న శక్తి రెండింటినీ జోడించాల్సిన అవసరం ఉంది**

సీనియర్లకు ఉన్న అనుభవం, యువతకు ఉన్న శక్తి రెండింటినీ జోడించాల్సిన అవసరం ఉంది. సీనియర్లే పార్టీకి కాపలా కాశారు. వారే పార్టీకి అండగా నిలబడ్డారు. నాలుగు దశాబ్దాలు పార్టీని ముందుకు తీసుకెళ్లారు. దీనిని మనం మర్చిపోకూడదు. పార్టీ పదవుల విషయంలో దామాషా ప్రకారం పదవులు ఇవ్వాలి. అందరినీ కలుపుకుని పోవాలి. నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత నిర్మాణం బాగా చేసిన వారిలో మంత్రి నిమ్మల రామానాయుడు గారు నెం.1గా ఉన్నారు. మంగళగిరి ఐదో స్థానంలో ఉంది. మనలో పోటీతత్వం రావాలి. బాగా కష్టపడాలి. బాగా పనిచేసిన కార్యకర్తలను సాంకేతిక పరిజ్ఞానం సాయంతో గుర్తించాలి. నా నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా బాగా పనిచేసిన కార్యకర్తలను సత్కరించడం జరుగుతోంది.

**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలి**

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలి. కుటుంబ సాధికార సారథి నుంచి పొలిట్ బ్యూరో సభ్యుల వరకు అందరం రోడ్డెక్కాలి. అందరం పాల్గొనాలి. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలి. డోర్ టూ డోర్ వెళ్లినప్పుడు ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ ను యాప్ లో నమోదు చేయాలి. మై టీడీపీ యాప్ ద్వారా మీరు చేసిన పనులు పార్టీకి తెలియజేయాలి. నెల రోజుల పాటు తూచా తప్పకుండా అందరం డోర్ టూ డోర్ ప్రచారం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మంత్రులు అచ్చం నాయుడు పయ్యావుల కేశవ్ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హోం మంత్రి అనిత పార్టీ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాగంట శ్రీనివాసులు రెడ్డి కొల్లు రవీందర్ సవితమ్మ రాంప్రసాద్ రెడ్డి విప్ కాలువ శ్రీనివాసులు పార్లమెంట్ సభ్యులు పార్థసారథి చిన్నరాజప్ప పార్టీ అధ్యక్షుడు పళ్ళ దేవినేని ఉమా మంత్రి శ్రీనివాస్ బైరెడ్డి శబరి ఇతర ప్రజాప్రతినిధులు శాసనసభ్యులు నామినేటెడ్ చైర్మన్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు వారందరికీ సీఎం చంద్రబాబు నాయుడు నారా లోకేష్ పలు సూచనలు చేశారు

## అమాత్యా మేలుకో.. పప్పూ నిద్ర వదులు: వైఎస్ జగన్

**తాడేపల్లి:** ఏపీ ఈసెట్ రిజల్ట్స్ వచ్చి 45 రోజులవుతున్నా ఇంకా కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం కాకపోవడంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. చంద్రబాబు సర్కారును నిలదీశారు ఇది ఏపీ విద్యావ్యవస్థలో నెలకొన్న దారుణ పరిస్థితులకు మరో నిదర్శనమంటూ వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు వైఎస్ జగన్. 'రాష్ట్రంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందనడానికి ఏపీఈసెట్ అడ్మిషన్లే పెద్ద ఉదాహరణ. ఈసెట్ రిజల్ట్స్ వచ్చి దాదాపు 45 రోజులు అవుతున్నా ఇప్పటికీ కౌన్సిలింగ్ ప్రారంభం కాలేదు. మరోవైపు రేపటి నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులకు క్లాసులు ప్రారంభం అవుతున్నాయి. ఇంజినీరింగ్ రెండో ఏడాదిలో అడ్మిషన్లకోసం 34వేల మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఈసెట్ పరీక్షలు రాస్తే అందులో 31,922 మంది ఉత్తీర్ణత సాధించారు. గతనెల మే 15న ఫలితాలు వెలువడినా, ఇప్పటికీ కౌన్సెలింగ్ ప్రక్రియపై షెడ్యూల్ విడుదలచేయకపోవడం, ఆ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాకపోవడం, విద్యావ్యవస్థలో నెలకొన్న దారుణ పరిస్థితులకు మరో నిదర్శనం. అమాత్యా మేలుకో.. పప్పూ నిద్ర వదులు' అంటూ విమర్శించారు.

## కరేడు గ్రామ ప్రజలపై పోలీసుల నిర్బంధాన్ని ఖండిస్తున్నాం.

-మొదటిపేజీ తరువాయి

గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ నిర్బంధకాండ కొనసాగించటం దారుణం. రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల్ని ప్రయోగించి రైతులు, గిరిజనులు, మహిళలను అక్రమంగా అరెస్టులకు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. కరేడు గ్రామ ప్రజల ఆందోళనకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన ఏఐసిసి సభ్యురాలు సుంకర పద్మశ్రీ పట్ల దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం.ఇండోసోల్ కంపెనీ కోసం రాష్ట్ర ప్రభుత్వం బలవంతపు భూసేకరణ ఆపాలని, ప్రజలపై నిర్బంధ కాండను ప్రయోగించిన పోలీసులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

## హై లెవల్ సరే... కేడర్ సంగతేంటీ

-మొదటిపేజీ తరువాయి

అధికారంలోకి రానివ్వబోమని చెబుతుండటాన్ని అర్థం చేసుకోవచ్చు. అయితే ఇది వింటానికి చాలా బాగుంటుంది. పవన్ కల్యాణ్ చెప్పినట్లుగానే సినిమాల్లో ఆ డైలాగులు బాగుంటాయి. బయట అంటే తొక్కి నారతీస్తాం అని హెచ్చరించారు. అలాగే స్టేజీ పై మాట్లాడిన మాటలు బాగానే ఉంటాయి. విజయం తమదేనని, కూటమి విడిపోదని చెప్పుకోవచ్చు. కానీ వేదిక కింద పరిస్థితి ఏంటన్నది పవన్ కల్యాణ్ కు అర్థమవుతుందా? అని ఆ పార్టీ నేతలే ప్రశ్నిస్తున్నారు. తన సొంత పార్టీ నేతలపైనే అనుమానంతో పవన్ కల్యాణ్ ఒక కన్నువేసి ఉంచడమే కాకుండా సర్వేలు కూడా చేయించుకోవడం చూస్తుంటే ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఎంత మాత్రం ఉందో తెలుసుకునే ప్రయత్నం అయినా ఉండాలి. లేకుంటే వారి గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలన్న తపన కావచ్చు మోదీ.. పవన్... చంద్రబాబు ఈ ముగ్గురు కలసి నడుస్తారు. పోటీ చేస్తారు కూడా. అందులో వివాదమే లేదు. కానీ కిందిస్థాయి క్యాడర్ కదా కలసి నడవాల్సింది. సామాజికవర్గాలు కదా కలసి పనిచేయాల్సింది. ద్వితీయ శ్రేణి నేతలు కదా కట్టడిగా ఉండాల్సింది. కానీ ప్రస్తుతం ఏడాదిలోనే కూటమి పార్టీల్లో మూడింటిలో క్యాడర్ సంతృప్తిగా లేదు. కొద్దో గొప్పో కొంత శాతం ఎక్కువగా క్యాడర్ సంతోషంగా ఉంది తెలుగుదేశం పార్టీలోనే. ఎందుకంటే పనులు జరుగుతున్నవి వారికే. కాంట్రాక్టులు దక్కుతున్నవి వారికే. చిన్నచిన్న పనులతో పాటు నామినేటెడ్ పోస్టులు కూడా అత్యధికంగా చేజిక్కించుకుంటున్నది తెలుగు తమ్ముళ్లే. అందుకే తెలుగుదేశం పార్టీలో యాభై శాతం క్యాడర్ సంతృప్తి కరంగానే ఉంది. ఇక జనసేన విషయానికి వస్తే తాము గెలిచిన 21 నియోజకవర్గాల్లో. గెలిపించిన 154 నియోజకవర్గాల్లో సంతృప్తికరంగా లేరు. అసలు నిజం చెప్పాలంటే జనసేనఎమ్మెల్యలు ఉన్న చోట వారికంటే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జులకే పనులు ఎక్కువగా జరుగుతున్నట్లు ఆ పార్టీ నేతలే ఆరోపిస్తున్నారు. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అని లేదు. దాదాపు 175 నియోజకవర్గాల్లో మూడు పార్టీల క్యాడర్ మధ్య సఖ్యత లేదు. కలుపుకుని పోవాలని ప్రయత్నించే నేత లేరు. అలాగే ద్వితీయ శ్రేణి నేతల్లోనూ కలసి ఉందామన్నధ్యాస లేదు. ఒకరిపై ఒకరు కసి, పగ పెంచుకునే స్థాయికి వచ్చారు. ఏడాదిలోనే ఇలా ఉంటే ఇక మీ ముగ్గురు పైన కలసి లాభమేముందయ్యా అని సోషల్ మీడియాలో సెటైర్లు పడుతున్నాయి జనసేనాని పైన.

## చంద్రబాబు సమర్థత కారణంగానే ఆర్థిక వ్యవస్థ గాడిన పడుతోంది

-మొదటిపేజీ తరువాయి

కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, పయ్యావుల కేశవ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, తమ ప్రభుత్వ భవిష్యత్ కార్యాచరణను వివరించారు.

**పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ మంత్రి**

గత వైసీపీ పాలకులు ప్రజాసేవను విస్మరించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు వంటి సమర్థుడు ముఖ్యమంత్రిగా ఉండటం వల్లే ఆరు నెలల్లోనే ఆర్థిక వ్యవస్థ గాడిన పడుతోందన్నారు. గత ప్రభుత్వం దాదాపు రూ. 10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి, 95కు పైగా కేంద్ర పథకాలను నిలిపివేసిందని ఆరోపించారు. కేంద్ర నిధులను దారి మళ్లించగా, తాము అధికారంలోకి వచ్చాక రూ. 14,479 కోట్లు చెల్లించి 75 పథకాలను పునఃప్రారంభించామని వివరించారు. ఉద్యోగుల బకాయిలు రూ. 10,925 కోట్లు, వర్క్ బిల్లులు రూ. 14,810 కోట్లు చెల్లించామని తెలిపారు. జగన్ రెడ్డి హయాంలో ధాన్యం రైతులకు డబ్బులు ఎగ్గొడితే, తాము 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని చెప్పారు. మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి హామీలను నిలబెట్టుకున్నామని గుర్తుచేశారు.

**కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ శాఖ మంత్రి**

2024 ఎన్నికల్లో సాధించిన విజయం పూర్తిగా పార్టీ కార్యకర్తల కష్టమేనని, తోట చంద్రయ్య వంటి వారి ప్రాణత్యాగాల ఫలితమేనని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ విజయాన్ని నిలబెట్టుకోవాలంటే కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకోవాలని సూచించారు. గతంలో జగన్ రెడ్డి ఫేక్ హామీలతో అధికారంలోకి వచ్చి దుర్మార్గమైన పాలన సాగించారని, టీడీపీ నేతలపై తప్పుడు కేసులు బనాయించి వేధించారని విమర్శించారు. వాటన్నింటినీ ఎదుర్కొని అఖండ విజయం సాధించామని, ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలో అమరావతి, పోలవరం పనులు పరుగులు పెడుతున్నాయని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కోటి సభ్యత్వాలతో టీడీపీ అతిపెద్ద పార్టీగా ఉందని, మనం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

**రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి**

గత పాలకుల విధ్వంసానికి, అరాచకానికి 'చలో ఆత్మకూరు' ఘటనే నిదర్శనమని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. అందుకే ప్రజలు కూటమికి 94% స్ట్రైక్ రేట్‌తో చారిత్రక తీర్పు ఇచ్చారని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండటం మన అదృష్టమని, దీని ద్వారా రాష్ట్రానికి భారీగా నిధులు తీసుకురాగలమని చెప్పారు. గత పాలకులు రాష్ట్ర జీవనాడి అయిన పోలవరాన్ని నాశనం చేశారని, కానీ ఇప్పుడు కేంద్ర సహకారంతో 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 22 మంది ఎంపీలు ఉండి కూడా జగన్ రెడ్డి రైల్వే జోన్, వైజాగ్ స్టీల్ ప్లాంట్ గురించి ఏనాడూ నోరు మెదపలేదని విమర్శించారు. సీఎం చంద్రబాబు మార్గనిర్దేశంలో 'విజన్ 2047' లక్ష్యంగా రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ 1గా నిలపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర సహాయ మంత్రి**

ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మేలును ప్రతి నాయకుడు, కార్యకర్త ఇంటింటికీ వెళ్లి వివరించాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సూచించారు. అదే సమయంలో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ఇందుకు కంపెనీలు రావాలంటే ప్రభుత్వంపై నమ్మకం కలగాలని తెలిపారు. ప్రతి నాయకుడు తమ ప్రాంతంలో కంపెనీల ఏర్పాటుకు చొరవ చూపి ఉద్యోగ కల్పనకు సహకరించాలని కోరారు.

## సంపాదకీయం

# ఐక్యరాజ్యసమితి ఏం చేస్తోంది


కొన్నేళ్లుగా ప్రపంచంలో యుద్ధాలు వివిధ దేశాల మధ్య జరుగుతున్నా అడ్డుకోవలసిన యుఎన్ఓ అసలు పట్టించుకోకుండా ప్రేక్షక పాత్ర వహిస్తున్నదని ఆరోపణలు వస్తున్నాయి. నిజానికి ఇది వాస్తవం కూడా. ఈనెలలో ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య అత్యంత భయానకంగా మొదలైన యుద్ధాన్ని కూడా నిలువరించే ప్రయత్నాలను ఐరాస చేయడం లేదని విమర్శలు వస్తున్నాయి.మానవుని మనుగడ కోసం వనరులకు మరింతగా అవసరాలు తీర్చేందుకు పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుని గ్రహాంతరాల కు వెళ్లి మరీ ఖనిజాలు, నీటి వనరులు తదితర ప్రకృతి వనరులు కనుగొనే ప్రయత్నం చేస్తుంటే అదే పరిజ్ఞానం వినియోగించుకొని భూమండలంలో కొన్ని దేశాలు యుద్ధం పేరుతో విధ్వంసం సృష్టి స్తూ మానవ వినాశనం కోరుకోవటం క్షమించరాని నేరంఅసలు యుద్ధం అంటేనే ఒక అనాగరిక చర్య. ఇలాంటి అనాగరిక వ్యవస్థలో వున్న కొన్ని దేశాలను యుద్ధం నివారించేందుకు మరికొన్ని మా నవ సంక్షేమ కార్యక్రమాలకు భిన్నంగా మారకుండా ఉండే లక్ష్యంతో అమెరికాలోని న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి (యుఎన్ఓ) ఏర్పాటైంది. అయితే కొన్నేళ్లుగా ప్రపంచంలో యుద్ధాలు వివిధ దేశా ల మధ్య జరుగుతున్నా అడ్డు కోవలసిన యుఎన్ఓ అసలు పట్టించుకోకుండా ప్రేక్ష క పాత్ర వహిస్తున్నదని ఆరోపణలు వస్తున్నాయి. నిజానికి ఇది వాస్తవం కూడా. ఇజ్రాయిల్, హమాస్, రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య సుమారు రెండేళ్లుగా జరుగుతున్న యుద్ధంలో ఆస్తి ప్రాణ నష్టాలు దా రుణంగా సంభవిస్తున్నా ఏ మాత్రం పట్టించుకోకపోగా ఈనెలలో ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య అత్యంత భయానకంగా మొదలైన యుద్ధాన్ని కూడా ఐరాస పట్టించుకు న్నట్టు కనిపించడం లేదు. పైగా రగులుతున్న రావణకాష్టంలో ఐరాసలో శాశ్వత సభ్యత్వం కలిగిన అగ్రదేశాలు మరింతగా ఆజ్యం పోస్తూ యుద్ధాన్ని ఉధృతం చేసే ప్రయత్నం చేయటం మరింత విషాదకరం. ఐక్యరాజ్యసమితి స్థాపనకు ముఖ్య కారణం పరిశీలిస్తే అసలు విషయాలు బోధపడతాయి. ఐరాస రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత 1945 అక్టోబర్ 24న అధికారికంగా ప్రారంభమైంది. దాని చార్టర్‌ని చైనా, ఫ్రాన్స్, సోవియట్ యూనియ న్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్, ఇతర దేశాలకు సంతకం చేసి, వారు ఆమోదించిన తరువాత ఉనికిలోకి వచ్చింది.ప్రస్తుతం 75 సంవత్సరాలు గడచినా తొలుత రూపొందించిన చార్టర్ ప్రకారం అంతర్జాతీయ శాంతిభద్రతలు కాపాడటం, అవసరమైన వారికి మానవతా సహాయం చెయ్యటం వంటివాటితో పాటు మానవ హక్కులు పరిరక్షించటానికి కృషి కూడా ఐరాస ఆధ్వర్యంలో పెద్దగా జరగడం లేదు. అంతర్జాతీయ చట్టాలను నిలబెట్టే దిశగా ఆశించిన మేర ఆ సంస్థ అంతగా చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.అంతర్జాతీయ శాంతి కి ముప్పు ఉందా లేదా దురాక్రమణ చర్య ఉందా అని నిర్ణయించడానికి ఏర్పాటైన 15 మంది సభ్యులతో కూడిన భద్రతా మండలి సభ్యులు వుంటారు. అంతర్జాతీయ శాంతి భద్రతలు కాపాడటం ఈ మండలి ముఖ్య భాద్యత. వీరంతా ఒక్కో ఓటును కూడా కలిగి ఉంటారు.వీరు ఆదేశించిన నిర్ణయాలను అన్ని సభ్యదేశాలు పాటించాల్సి వుంటుంది. కొన్ని సందర్భాల్లో ఈ భద్రతామండలి అంతర్జాతీయ శాంతిభద్రతలను పరిరక్షించటానికి లేదా పునరుద్ధరించటానికి అంక్షలు విధించటానికి లేకుంటే బల ప్రయోగం చేసి కాపాడే అధికారాన్ని సైతం కలిగి వుంది. ఈ ఆర్థిక సంవత్సరం ఈ భద్రతామండలిలో సభ్యులుగా మనకు అత్యంత శత్రువైన పాకిస్థాన్‌తో సహా పన్నెండు దేశాలు వున్నాయి. అవి అల్జీరియా, చైనా, డెన్మార్క్, ఫ్రాన్స్, గ్రీస్, గయాన, పనామా, రిపబ్లిక్ కొరియా, రష్యా, సియెర్రా లియోన్, స్లోవేనియా దేశాలు వున్నాయి. అక్షరమాల ప్రకారం ఒక్కొక్క నెల ఒక్కో సభ్య దేశం మండలి అధ్యక్ష పదవిని నిర్వహించటం జరుగుతుంది.అయినా, ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో శాశ్వ త సభ్యతం కలిగిన చైనా, ఫ్రాన్స్, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్‌లు. కాగా ఈ దేశాలు అతిముఖ్య తీర్మానాలకు సంబంధించిన ఓటింగ్‌లో వీటో అధికారం కలిగి ఉన్నాయి. దాంతో ఈ ఐదు దేశాలు 'ఆడిందే అట పాడిందే పాట' అని చెప్పాలి. ఈ శాశ్వత సభ్యత్వం కలిగిన ఐదు దేశాలు రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో మిత్రదేశాలుగా ఉండి ఆ యుద్ధంలో విజేతలుగా నిలిచాయి.నాటి నుంచి ప్రపంచం లోనే అత్యంత శక్తివంతమైన సైనిక దళాలను నిర్వహిస్తున్నాయి. అలాగే, ప్రపంచం లోనే 10 అతిపెద్ద ఆయుధ ఎగుమతిదారుల జాబితాలో ఈ ఐదు దేశాలు వున్నాయి. ఇంకా అనేక మౌలిక సిద్ధాంతాలతో ఏర్పాటైన ఈ ఐక్యరాజ్యసమితిలో సుమారు పదివేల మంది ఉద్యోగులు వివిధ హోదాల్లో పని చేస్తున్నారు. అయినప్పటికీ యుద్ధం పేరుతో రగులుతున్న పలు దేశాల్లో జోక్యం చేసుకోవటానికి ఐక్యరాజ్యసమితి ముందుకు రాలేని స్థితి. కారణం ఈ ఐదు శాశ్వత సభ్యదేశాలు 'తానా అంటే తందాన అనటమే' అనే ఆరోపణలు వున్నాయి. 2019 జూన్ 13న ఐక్యరాజ్యసమితి వచ్చే 2030 నాటికి ప్రపంచ ఆర్థిక నివేదికను సుస్థిర పరిచే అజెండాని వేగవంతం చెయ్యటానికి సంతకాలు చెయ్య టం జరిగింది. అయితే, సభ్య దేశాలు 2025 నాటికి కూడా సభ్యత్వం చెల్లింపులో జాప్యం చేసిన కారణంగా సమితి ఆర్థిక సంక్షోభంలో వుంది.వీటిలో ముఖ్య సభ్య త్వం కలిగిన యునైటెడ్ అమెరికా తరచూ కావాలని యునైటెడ్ నేషన్స్‌ని ప్రభావితం చెయ్యటానికి సభ్యత్వ చెల్లింపుల్లో ఆలస్యం చేయటంతో ఇతర దేశాలు కూడా దీన్ని అనుకరించి సభ్యత్వం చెల్లించటంలో అల క్ష్యం చెయ్యటం జరుగుతోంది. ఫలితంగా ఐక్యరాజ్యసమితి ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. చివరికి మొత్తం 193 సభ్య దేశాలకుగాను గత మే19 నాటికి కేవలం 61 దేశాలు తమ బకాయలను పూర్తి గా చెల్లించటంతో కొంత ఆర్థిక స్థితి మెరుగయ్యింది. శాశ్వత సభ్యత్వం వున్న ఐదు దేశాలు మానవాళికి ముప్పు కలిగించే యుద్ధం సంభవించినప్పుడు దానిని నివారించేందుకు జోక్యం చేసుకోవు. కారణం వాటి ఆయుధ ఉత్పత్తుల వ్యాపారం జో రందుకోవాలనేది దాని వెనుక వున్న ప్రధాన లక్ష్యం అన్నది నిపుణుల విశ్లేషణ. ఇవి అన్నీ పరిశీలిస్తే యుద్ధాన్ని ఆపలేని ఐక్యరాజ్యసమితి చేతులు ఎత్తేసినట్టే కనిపిస్తున్నది. 'ఎవరి దారి వారి ని వారు చూసుకోమనే' ఉద్దేశ్యంతో వున్న ఆ అంతర్జాతీయ సంస్థ 'వుంటేమి లేకుంటే నేమి' అని అనేక దేశాలు ప్రశ్నిస్తున్నాయి.

# ఐదు గ్రామాల అంతులేని గోస



రెండు దేశాల మధ్య సరిహద్దు సమస్య గురించి ప్రజలు గోసపడితే ఆశ్చర్యపోనవసరం లేదు. అది సర్వసాధారణం. అయినప్పటికీ, భారత్, బంగ్లాదేశ్‌కు మధ్య కొన్ని గ్రామాల విషయంలో సమస్య తలెత్తినప్పుడు రెండు దేశాలు సామరస్యంగా పరిష్కరించుకున్నాయి. కానీ, ఆంధ్రప్రదేశ్ పునర్విభజనలో భాగంగా ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసిన ఐదు గ్రామాల ప్రజలు మాత్రం స్వదేశంలో పరాయివాళ్లుగా, ద్వితీయ శ్రేణి పౌరులుగా నివసిస్తున్నారు. అందరూ ఉన్నా అనాథలుగా బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. వాళ్లు సాంకేతికంగా ఆంధ్రాలో ఉన్నప్పటికీ మానసికంగా తెలంగాణలోనే ఉన్నారు. విభజనకు పూర్వం భద్రాచలంలో అంతర్భాగమైన ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, గుండాల, పురుషోత్తపట్నం గ్రామాల ప్రజలకు భద్రాచలంతో పేగుబంధం ఉన్నది. అశాస్త్రీయంగా ఏపీలో కలిపిన ఈ గ్రామాలు పోలవరం ముంపు జాబితాలో, ప్యాకేజీ జాబితాలోనూ లేవు. అశాస్త్రీయంగా ఈ గ్రామాలను విలీనం చేయడం వల్ల దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. భద్రాచలం నుంచి పర్ణశాలకు వెళ్లాలంటే ఆంధ్రాలో కలిపిన ఐదు గ్రామ పంచాయతీల పరిధిలో 9 కిలోమీటర్లు ప్రయాణించాలి. దీంతో భద్రాచలం నుంచి పర్ణశాల వెళ్లే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ఐదు గ్రామ పంచాయతీల పరిధిలో ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే భద్రాచలం నుంచి అంబులెన్స్ రావడం లేదు. ఆంధ్రా నుంచి రావాలి. అందుకు కొన్ని గంటల సమయం పడుతుంది. జిల్లా కేంద్రమైన పాడేరుకు వెళ్లాలంటే రెండు ఘాటు రోడ్లు దాటుకుంటూ 420 కిలోమీటర్లు ప్రయాణించాలి. అత్యవసర సేవల కోసం 80 కిలోమీటర్లు ప్రయాణించి చింతూరులోని ఏరియా ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తున్నది. ఏదైనా సమస్య వచ్చి ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లాలంటే నియోజకవర్గ కేంద్రమైన రంపచోడవరానికి 150 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తున్నది. మన రాజ్యాంగ పీఠికలో మనది ప్రజాస్వామ్య దేశమని ఉంటుంది. కానీ, ఆ గ్రామాల్లో ప్రజాస్వామ్యం లేదు, పాలన అసలే లేదు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఈ గ్రామాల్లో ప్రచారం చేయరు. ఈ గ్రామాల్లో ఓట్లు అడగటానికి రారు. ఒకవేళ రావాలనుకున్నా హెలికాప్టర్ తప్ప, వేరే మార్గం లేదు. ఈ గ్రామా ల ప్రజలు నాయకులకు సమస్యలు విన్నవించుకునే పరిస్థితి ఉండదు. ఒకవేళ ఎంపీని కలవాలంటే 2 రోజులు ప్రయాణం చేయాల్సిందే. ఇదే కాక ఈ సాంకేతిక సమస్య వల్ల భద్రాచలం అభివృద్ధి సైతం కుంటుపడుతున్నది. భద్రాచలంకు ఒకవైపు గోదావరి మూడు వైపులా ఆంధ్ర ఉండటం వల్ల పట్టణంలో డంపింగ్ యార్డుకు జాగ లేక గత పదకొండేండ్లుగా గోదావరి నదిలోనే చెత్త వేస్తున్నారు. దీంతో గోదావరితోపాటు భద్రాచలం పట్టణంలోని కొన్ని కాలనీలు కాలుష్యమయం అవుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఈ గ్రామాల విద్యార్థుల చదువులు భద్రాచలంలోనే కొనసాగాయి. అనాలోచితంగా తీసుకున్న విలీన నిర్ణయం మూలంగా ఇప్పుడు ఆ విద్యార్థులు స్థానికేతరులు అవుతున్నారు. పుట్టి పెరిగిన ఊరిలో సైతం సాంకేతికంగా స్థానికేతరులు అవ్వడంతో ఎటుకాని పక్షులు అవుతున్నారు. ఆంధ్రాలో ఈ గ్రామాల ప్రజలను పరాయివాళ్లుగా చూస్తున్నారు. స్వరాష్ట్రంలో సాంకేతికంగా వెలివేయబడి 11 ఏండ్లుగా నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ ఐదు గ్రామాల ప్రజలే కాదు, భద్రాచలం రామయ్య ఆలయం కూడా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నది. రామయ్య 14 ఏండ్ల వనవాసం తర్వాత పట్టాభిషిక్తుడయ్యాడు. కానీ, 11 ఏండ్లుగా ఆ ఐదు గ్రామాల ప్రజలు వనవాసమేగుతున్నారు. గొల్లకొండ నవాబు అబుల్ హసన్ కుతుబ్ షాను ఎదిరించి ఆనాడు భక్తరామదాసు ఆలయాన్ని నిర్మించి సీతారాములకు ఆభరణాలు చేయించాడు. మాన్యం భూములు, ఆస్తులు సైతం నెలకొల్పాడు. కానీ, నేడు ఆ ఆస్తులను శ్రీరాముడి భద్రాచల ఆలయం అనుభవించలేని దుస్థితి దాపురించింది. కనుల పండువగా బాల రాముడికి అయోధ్యలో అత్యంత భవ్యమైన రామాలయం ఏర్పాటైంది. కానీ, మన భద్రాచల శ్రీరాముడి మాన్యం మాత్రం రాముడికి దక్కడం లేదు. వనవాసంలో అత్యంత ఎక్కువ కాలం రెండున్నర ఏండ్లు మన భద్రాచలంలోనే సీతారాములు గడిపారని పురాణాలు చెప్తున్నాయి. భద్రాచలం సీతారాముల ఆలయం తెలంగాణలోనే ఉంది. కానీ, రాములవారి 917 ఎకరాల భూములు మాత్రం ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామ పంచాయతీల్లో ఒకటైన పురుషోత్తపట్నంలో ఉన్నాయి. ఆ ఐదు గ్రామ పంచాయతీలు ఏపీలో ఉండటం వల్ల భద్రాచలం ఆలయ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. రావణుడు సీతమ్మను ఎత్తుకెళ్తుంటే రావణున్ని ఎటపాక గ్రామంలోనే జటాయువు అడ్డుకుంది. ఉష్ణ గుండం వద్ద సీతమ్మ తల్లి స్నానమాచరించిన పవిత్ర స్థలం గుండాల గ్రామం వద్దనే ఉంది. వీటన్నింటిపై పక్క రాష్ట్రానికి అధికారాలు ఉండటం, తెలంగాణకు వాటిపై అధికారం, పట్టు లేకపోవడంతో భద్రాచల ఆలయ అభివృద్ధి కుంటుపడటమే కాకుండా, పర్యవేక్షణ కొరవడుతున్నది. ఆలయం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నది. సీతారాములు నడియాడిన ఆ ఐదు గ్రామాల్లో ఒక్కో గ్రామంలో ఒక్కో ఆనవాలు ఉన్నది. శ్రీరాముడి ఆలయాన్ని ఒక రాష్ట్రంలో, రాముడి మాన్యం, ఆనవాళ్లు మరొక రాష్ట్రంలో పెట్టి ఆలయానికి, ఆస్తులకు సంబంధం లేకుండా చేయడం శ్రీరాముడికి ద్రోహం చేయడమే అవుతుంది. శ్రీసీతారాముల ఆనవాళ్లను, వాళ్లు నడయాడిన ప్రతీ అడుగును ఒకే రాష్ట్రంలో ఉంచితే వాటిని ఒక పర్యాటక ప్రదేశంగా మలచవచ్చు. భద్రాచలాన్ని ఒక ఆధ్యాత్మిక నగరంగా మార్చే గొప్ప అవకాశం ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల భద్రాచలం, సాక్షాత్తు శ్రీరాముడే నిస్సహాయతకు గురవుతున్న దౌర్భాగ్యపు పరిస్థితి ఇది. ఈ ప్రాంతం ఆధ్యాత్మిక కళతప్పి బోసిపోయింది. ఇక్కడి ప్రజలు పదకొండేండ్లుగా అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయారు. ఐదు గ్రామాల్లో పర్యటించిన వ్యక్తిగా ప్రజల గోసను, ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని చూసి నేను చలించిపోయాను. ఇంతటి అమానవీయ నిర్ణయంపై ప్రభుత్వం తక్షణమే సమీక్ష చేసి, ఆ ఐదు గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలి. ఇది రాజకీయ సమస్య కాదు. పార్టీల లొల్లి కాదు. ఇదొక మానవీయ సమస్య, సామాజిక సమస్య. ఆ మేరకు, రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు మానవీయ కోణంలో ఆలోచించి, ప్రజాభీష్టం మేరకు ప్రధానమంత్రితో చర్చించాలి. ప్రధాని, ఏపీ ముఖ్యమంత్రి పెద్ద మనసుతో వారికి స్వాతంత్ర్యం కల్పించి ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలి.

# నాటో ఆయుధ పూజ!




అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గత ఏలుబడి నుంచీ నాటో కూటమిపై తెస్తున్న ఒత్తిళ్లు ఫలించాయి. గత డెబ్బయి ఆరేళ్లుగా తమ భద్రతను అమెరికాకు అప్పగించి నిష్పూచీగా ఉంటున్న ఆ దేశాలు ఎట్టకేలకు రక్షణ బడ్జెట్‌లను పెంచాలని తీర్మానించాయి. ఈ వ్యయం ఏటా పెరుగుతూ వాటి జీడీపీల్లో 5 శాతానికి చేరుకుంటుంది. ప్రస్తుతం ఆ దేశాల వ్యయం 2 శాతం మాత్రమే. ఇన్నాళ్లూ ట్రంప్‌ను పెద్దగా లెక్కచేయని ఆ దేశాలు బుధవారం నెదర్లాండ్స్‌లోని ది హేగ్‌లో శిఖరాగ్ర సదస్సు నిర్వహించి ఆయన్ను ఆకాశానికెత్తేశాయి. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్ అయితే 'డాడీ' అంటూ సంబోధించి, కేవలం ఆయన వల్లనే ఇన్నాళ్లకు వాస్తవ పరిస్థితులను గ్రహించి ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రశంసించారు. 12 దేశాలతో మొదలైన నాటో కూటమి ఇప్పుడు 32 సభ్య దేశాలతో కిక్కిరిసింది. అందరికందరూ అమెరికానూ, ట్రంప్‌నూ పొగడ్తలతో ముంచెత్తారు. ఇరాన్‌కు తన స్థానమేమిటో తెలియజెప్పి ఇజ్రాయెల్%-%ఇరాన్ యుద్ధం ఆపిన శాంతిదూతగా అభివర్ణించారు. ఈ ప్రహసనమంతా గమనిస్తే - నాటో దేశాల పరాధీనత, తమ ఆత్మగౌరవం పట్ల లేశమాత్రమైనా పట్టింపు లేని నిస్సహాయత కనబడతాయి. కానీ సదస్సు పొడవునా గంభీర వదనంతో ఉండిపోయిన ట్రంప్ ప్రశంసలకు పొంగిపోయినట్టు కనబడలేదు. రష్యాపై పోరాడుతున్న ఉక్రెయిన్‌కు సాయం అందిస్తామని ఒక్క మాటైనా అనలేదు. తమ వంతుగా నాటో దేశాలు కూడా దాన్ని పెద్దగా పట్టించుకోలేదు. ఉమ్మడి ప్రకటనలో రష్యా వల్ల దీర్ఘకాలిక బెడద ఉంటుందనీ, ఉక్రెయిన్‌కు మద్దతు కొనసాగుతుందనీ ఒక వాక్యంలో ప్రస్తావించి ఊరుకున్నారు. అంతకుమించితే ట్రంప్‌కు ఆగ్రహం కలుగుతుందన్న భయం ఉన్నట్టుంది. కూటమి తరఫున దృఢంగా నిలబడ తామని ట్రంప్ ఇచ్చిన హామీ ఒక్కటే కాస్త ఉపశమనం కలిగించే మాట. సమష్టి భద్రత కోసం రక్షణ వ్యయాన్ని జీడీపీలో 5 శాతానికి తీసుకెళ్లటం తమ ఉక్కుసంకల్పమని ఉమ్మడి ప్రకటన అభివర్ణించటం బాగానేవున్నా దాన్ని పరిపూర్తి చేయటానికి ఆ దేశాల ప్రజానీకం చాలా 'త్యాగాలు' చేయాల్సి ఉంటుంది. స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ అన్నట్టు పింఛన్లకూ, సంక్షేమ పథకాలకూ కత్తెరేయాలి. ఇది తమకు అసాధ్యమని కుండబద్దలు కొట్టారు. ప్రశంసల ప్రవాహంలో ఆయనొక్కడిదే భిన్నస్వరం. అందుకే సాంచెజ్‌పై ట్రంప్ విరుచుకు పడ్డారు. సుంకాలతో అంతకంతా వసూలు చేస్తానని హెచ్చరించారు. అటు తర్వాత బెల్జియం, స్లోవేకియాలు సాంచెజ్‌తో గొంతు కలిపాయి. ఈ మూడు దేశాలకు మాత్రమే కాదు... నాటోలోని ఇతర దేశాలకు సైతం జీడీపీల్లో 5 శాతం లక్ష్యాన్ని చేరటం ప్రాణాంతకం. కోతలపై, పొదుపు చర్యలపై పౌరుల నిరసనలు మిన్నంటుతాయి. నాటో దేశాలు ఇంత కాలమూ రక్షణ రంగం కన్నా వైద్య, విద్యారంగాలకే ప్రాధాన్యమిస్తున్నాయి. ట్రంప్‌కిచ్చిన హామీ నెరవేర్చాలంటే ఇకపై పాఠశాలల కన్నా ఆయు ధాలకే అధిక వ్యయం చేయాల్సి ఉంటుంది. ఈ సీజన్‌లో అమెరికాతోపాటు యూరప్ దేశాల్లో కూడా ఎండలు మండిపోతున్నాయి. 1950 తర్వాత ఈ స్థాయి ఉష్ణోగ్రతలు లేవని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. మున్ముందు ఇంకా పెరుగుతాయంటున్నారు. కానీ ఈ దేశాలు రక్షణ వ్యయం పెంచటానికి పర్యావరణ పరిరక్షణ నిధులకు సైతం కోతపెట్టాల్సి వస్తుంది. అసలు రష్యా రేపో మాపో దాడికి దిగుతుందని ఊదరగొడుతున్న నాటో... ఆ భయాందోళనలకు ప్రాతిపదికేమిటో ఇంతవరకూ చెప్పలేదు. ఇన్ని దశాబ్దాల నాటో చరిత్రలో ఒక్కసారి కూడా రష్యా పూర్వరూపమైన సోవియెట్ ఏనాడూ దండెత్తిరాలేదు. అది 1956లో హంగెరీ, 1968లో చెకొస్లోవేకియా, 1979లో అఫ్గానిస్తాన్‌లలో దురాక్రమణలకు పూనుకున్నది. నాటోలో భాగమైన పశ్చిమ యూరప్ దేశాలపైగానీ... ఆ మాటకొస్తే ఫిన్లాండ్, స్వీడన్, స్విట్జర్లాండ్, యుగోస్లేవియా, ఆస్ట్రియా వంటి తటస్థ దేశాల జోలికిగానీ పోలేదు. పైగా అప్పట్లో పశ్చిమ జర్మనీ ఛాన్సలర్‌గా ఉన్న విలీ బ్రాంట్ సోవియెట్ ఛత్రఛాయలో ఉన్న తూర్పు యూరప్ దేశాలతో సఖ్యతకు ప్రయత్నించారు. అంతేకాదు... స్వీడన్ ప్రధాని ఓలోఫ్ పామే ఆధ్వర్యంలో 1982లో ఒక కమిషన్ నియమించారు. రెండు యూరప్‌లూ విన్యాసాల సమయంలో అవతలి వారికి ముందస్తు సమాచార మీయటం, నిరంతరం సంభాషించుకుంటూ పరస్పర విశ్వాసాన్ని పెంచుకోవటం చేయాలని ఆ కమిషన్ సిఫార్సు చేసింది. ఈ శాంతి యత్నాలకు మెచ్చి విలీ బ్రాంట్‌కు 1971లో నోబెల్ శాంతి బహుమతి ఇచ్చారు. ఆ బహుమతి కోసం వెంపర్లాడుతున్న ట్రంప్‌కు ఈ చరిత్ర తెలిస్తే మంచిది. ఆయుధాలు పోగేస్తూ పోతే భద్రత భేషుగ్గా ఉంటుందని నాటోకు ఎవరు నూరిపోస్తున్నారో గానీ... అందువల్ల ఆయుధ బేహారులు మాత్రమే బాగుపడతారు. నిరుడు నాటో రక్షణ వ్యయం 1.47 లక్షల కోట్ల డాలర్లు. ఇందులో అమెరికా వాటా 93,500 కోట్ల డాలర్లు. మిగిలిన 53,500 కోట్ల డాలర్లు యూరప్ దేశాలది. నాటోలో సభ్యత్వం లేని ఉక్రెయిన్ తరఫున దౌత్యం నెరపి, రష్యాకు నచ్చజెబితే ఈ మాత్రం కూడా ఖర్చయ్యేది కాదు. భద్రత, రక్షణ చర్చల ద్వారా సాధ్యం తప్ప రక్షణ వ్యయం పెంచుకుంటూ పోవటం ప్రత్యామ్నాయం కాదు. వాస్తవానికి అమెరికాతో కలిసి అఫ్గాని స్తాన్, ఇరాక్ , సిరియా తదితర దేశాలపై... సొంతంగా బోస్నియా, హెర్జెగోవినా, లిబియాలపై దాడులు చేసి విధ్వంసం సృష్టించింది నాటోయే! సురక్షితమైన, భద్రమైన ప్రపంచాన్ని సృష్టించటం... వాతావరణ సంక్షోభాలను అధిగమించటం వర్తమాన యుగ అవసరం. అందుకు భిన్నంగా ఆయుధ పూజకు పూనుకుంటే నాటో దేశాలతోపాటు ప్రపంచమంతా నష్టపోతుంది.

# జూలై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి:

**ఏఐటియుసి- జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్**




**గుంతకల్లు జూన్ 29 (ప్రజాజ్యోతి):** కేంద్రం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసి కార్మిక చట్టాలను కొనసాగించాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక బీటీ పక్కీరప్ప భవన్ నందు ఏ ఐ టి యు సి మండల సమితి ఆధ్వర్యంలో విలేకర్ల సమావే శంలో రాజేష్ గౌడ్ మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం అవలంబి స్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి జూలై 9న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మె చేపట్టాయన్నారు,కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక హక్కులను పూర్తిగా హరించిందన్నారు.కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నా అమలు జరగడం లేదన్నారు. అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు ,కేంద్రంలో 8 వ రాష్ట్రంలో 12 వ వేతన సంఘం ఏర్పాటు చేయాలన్నా రు.కార్మిక చట్టాలను కొనసాగించి లేబర్ కోడ్లను రద్దు చేయాల న్నారు.ప్రైవేటీకరణ విధానాలు నిలుపుదల చేసి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్నారు,సుప్రీం కోర్టు సూచన మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. పర్మినెంట్ కార్మికులకు బకాయి ఉన్న డిఏ లు,సరెండర్ లీవ్స్ ఏన్క్యాష్ మెంట్లు వెంటనే ఇవ్వాలన్నారు.స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలన్నారు,ఆటో,హమాలీ,వీధివ్యాపారస్థులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిం చాలన్నారు,ఇతర డిమాండ్లపై జరుగు సమ్మెలో ఐ౦౦౦కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహేష్,ఏఐటీ యూసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, ఈశ్వరయ్య,నాయకులు చితంబరి,గురుస్వామి,మునిస్వామి,సత్యా,ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అమిలినేని కుటుంబం మచ్చలేని కుటుంబం

**నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి**

**గుంతకల్లు జూన్ 29 (ప్రజా జ్యోతి):** కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని కుటుంబం మచ్చలేని కుటుంబమని,అమిలినేని సురేంద్రబాబు మీద ప్రతిపక్షం వారు చేస్తున్న ఆరోపణలను నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షులు ఆనంద రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆదివారం పట్టణంలోని డాక్టర్ పత్తి హిమబిందు కార్యాలయం నందు ఆనంద్ రెడ్డి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అమిలినని సురేంద్రబాబు జీవితం తెరచిన పుస్తకం లాంటిదని,ఆయన మనసు ఒక వజ్రం లాంటిదని అన్నారు.త్వరలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని 114 చెరువులకు నీరు అందించే బిటిపి ప్రాజెక్టు ను సురేంద్రబాబు కృషితో శంకుస్థాపన కార్యక్రమం కూడా చేపట్ట డం జరుగుతుందని తెలియజేశారు.సురేంద్రబాబు కళ్యాణదు ర్గం నియోజకవర్గంను రాష్ట్రం లోనే ఒక మోడల్ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతారు అని అన్నారు.అలాగే ఎస్ఆర్సి సంస్థ ద్వారా దాదాపు 20వేల కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని అటు వంటి సంస్థ మీద ఆరోపణలు చేయడం తగదు అని మరియు అనంతపురము జిల్లా ఎస్పీ జగదీష్ శనివారం రోజున ఎస్ఆర్సి సంస్థకు క్లీన్ చీట్ ఇచ్చారని,ఈ స్టాంపుల కుంభకోణం కేవలం మీసేవ నిర్వాహకుల వల్లే జరిగిందని తెలియజేశారు.సురేంద్రబాబు కళ్యాణదుర్గం నియోజకవర్గం కి చేస్తున్న అభివృద్ధి పనులను కొనియాడారు.అలాగే సురేంద్రబాబు దాదాపు 1000 మందికి ఉచిత డీఎస్సీ కోచింగ్ ఇచ్చారని,నారా లోకేష్ జన్మది న సందర్భంగా సురేంద్రబాబు ఏర్పాటుచేసిన మెగా బ్లడ్ క్యాంప్ నందు దాదాపు 1000 కి పైగా యూనిట్ల రక్తాన్ని సమీకరించినందుకు గాను గవర్నర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. అలాగే అభయ ఫౌండేషన్ మరియు ఎస్ఆర్సి సహకారం తో ఉచితంగా కుట్టు మిషన్ నేర్పించడం మరియు బ్యూటి ఫికేషన్ కోర్స్ నేర్పించడం జరిగినది.కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని చాలా గ్రామాలకు ఆర్వో ప్లాంట్లను ఉచితంగా సురేంద్రబాబు ఏర్పాటు చేశారు.దాదాపు అన్ని గ్రామాలకు రోడ్లను వేయించారు.తన సొంత నిధులతో చాలా కార్యక్రమా లను నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టినారని సురేంద్రబాబు కృషితో గిర్నస్ ప్రెసిషన్స్ సంస్థ వారు తిమ్మసముద్రం వద్ద 1150




కోట్లతో బై మాడ్యులర్ చార్జ్ సిస్టమ్స్ యూనిట్ ని ఏర్పాటు చేస్తున్నారని దానివలన దాదాపు 300 మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలియజేశా రు.అలాగే కొత్త మీ డ్రోన్ టెక్నాలజీ కోర్స్ ను కూడా దాదాపు వంద మందికి శిక్షణను కూడా సురేంద్రబాబు చేపడుతున్నారు.ఇలా చెప్పుకుంటూ పోతే సురేంద్రబాబు చేసిన సేవా కార్యక్రమాలను ఒక పుస్తకం రూపంలో ప్రచురించవచ్చు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దబ్బర నారాయణ, సీనియర్ టిడిపి నాయకులు బ్రహ్మయ్య,లోకేంద్ర,కదిరప్ప, రమణ తదితరులు పాల్గొన్నారు.

# రేపు మలకపల్లి గ్రామానికి ముఖ్యమంత్రి చంద్రబాబు రాక






**పెన్షన్ పంపిణీ, మార్గదర్శుల, లబ్ధిదార కుటుంబాలతో ముఖాముఖి**

**కలెక్టర్ పి ప్రశాంతి**

**తాళ్లపూడి,జూన్ 29, ప్రజా జ్యోతి న్యూస్** తూర్పు గోదావరి జిల్లా పర్యటన లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో జులై ఒకటవ తేదీన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో , అనంతరం పి.4 గ్రామ సభలో పాల్గొనడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు ఆదివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సమన్వయ శాఖలఅధికారులతో మంగళవారం సీఎం పర్యటన నేపథ్యంలో సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్య మంత్రినారాచంద్రబాబు నాయుడు తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజక వర్గంలో తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో పర్యటన నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్ల విషయంలో జిల్లా అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని తెలియ చేశారు వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డి ఆర్వో టి. సీతారామ మూర్తి, ఆర్డీవో రాణి సుస్మిత, సిపివో ఎల్ అప్పల కొండ, డిఆర్డిఏ పిడి ఎన్వివిఎస్ మూర్తి,డీఐపిఆర్వో కె. లక్ష్మీ నారాయణ, హౌసింగ్ పిడి ఎస్ భాస్కర్ రెడ్డి , డిటిసి ఆర్ సురేష్, డీఎం హెచ్ వో కే వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ ఈ ఎస్బివి రెడ్డి , ఇతర జిల్లా అధికారులు, తహసిల్దార్ ఎంపిడివో లు, తదితరులు పాల్గొన్నారు ముఖ్యమంత్రి కార్యాలయ ఉన్నతాధికారులు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా లబ్ధిదారుల ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని తెలియ చేయడం జరిగింది అని పేర్కొన్నారు. పర్యాటనలో భాగంగా గ్రామ సభలో మార్గదర్శులుతో లబ్దిదార కుటుంబాలతో ముఖాముఖి కార్యక్రమం లో సీఎం పాల్గొనడం జరుగుతుందనీ పేర్కొనడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని , భద్రతా పరమైన ఏర్పాట్లు, గ్రామసభ తదితర అంశాలపై హెలిప్యాడ్ , రూట్ మ్యాప్ పై , మెడికల్ క్యాంపు ఏర్పాటు , అగ్ని మాపక వ్యవస్థ ఏర్పాట్ల , విద్యుత్ సరఫరా పై కలెక్టర్ సూచనలు చెయ్యడం జరిగింది. అనంతరం క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసం ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి వెళ్ళడం జరిగింది. ఈ పర్యటన పూర్తి స్థాయిలో విజయవంతం చేయడంలో, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. రానున్న 24 గంటలసమయాన్నివృధాపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే పెన్షన్ పంపిణీ కోసం లబ్ధిదారులు గుర్తింపు, మార్గదర్శులతో, లబ్ధిదార కుటుంబాల తో ముఖ్యమంత్రి ముఖాముఖి సంబంధించి జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, డిఆర్డిఏ పిడి లు వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. గ్రామ సభ వేదిక ద్వారా ప్రజలను, గ్రామస్తులను ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశంఇవ్వడంజరుగుతుందని, అందు కోసం ఆర్ అండ్ బి అధికారులు సభా వేదిక, హెలిప్యాడ్ ఏర్పాట్లను పూర్తి చేసి, భద్రత సిబ్బంది కి వివరాలు వెల్లడించా లన్నారు. సౌండ్ సిస్టమ్, డిజిటల్ స్క్రీన్, ప్రత్యక్ష ప్రసారం, మీడియా సమన్వయం తదితర అంశాలను సమాచార శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశాల మేరకు అన్ని విధాలుగా పకడ్బంది ఏర్పాట్లు చెయ్యాల్సి ఉంటుందన్నారు. ప్రోటోకాల్ అనుసరించి ఏర్పాట్లను పర్యవేక్షణ చేయాల్సి ఉందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు,ఎస్పీనరసింహాకిషోర్,ఆర్డీవో,డి.ఎస్.పి,ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మలకపల్లి గ్రామంలో కలెక్టర్ పర్యటించడం జరిగింది

# హలో కాపు చలో విజయవాడ కార్యక్రమానికి తరలి వెళ్లిన కాపు నాయకులు

**తాళ్లపూడి ,జూన్29, ప్రజా జ్యోతి న్యూస్** విజయవాడ ప్రెస్ క్లబ్ నందు అమ్మ శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కాపు రిజర్వేషన్ పోరాట సమితి సభకి తాళ్లపూడి మండల కాపు సంఘం తరలి వెళ్లడం జరిగింది ఈ సందర్భంగా పలువురు కాపు నాయకులు మాట్లాడుతూ భారత దేశంలో ఏ కులము అయిన నష్ట పోయింది అంటే అది కాపు కులమే అని దానికి దశ దిశ నిర్దేశించిడానికి ప్రణాళిక లో భాగంగా హలో కాపు చలో విజయవాడ కార్యక్రమనకు హాజరవ్వడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాపు నాయకులు పుప్పాలసత్యనారాయణ ,అయితం మణికంఠ,విత్తం. నాని ,దూసనపూడి.రామాంజనేయులు ,బరిగంటి శ్రీను నిడదవోలు కాపు సంఘం నాయకులు పోలిరెడ్డి రాంబాబు తదితరులు ఉన్నారు



## జూన్ 30న బాపట్లలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**బాపట్ల జూన్ 29 (ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు కలెక్టరేట్, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు మరియు తహసీల్దార్ కార్యాలయాల్లో జరుగుతుంది. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా కార్యాలయాల్లో సమర్పించవచ్చు. అలాగే, వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. తమ అర్జీ యొక్క ప్రాసెస్ స్థితిని తెలుసుకోవడానికి '1100' నంబర్‌కు నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ వివరించారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఎండి గిరీష ని, చైర్మన్ రవి నాయుడు సమక్షంలో మర్యాదపూర్వం కలిసిన... కొవ్వాసు జగదీశ్వరి ..




**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 29** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఎండి గిరీష విజయవాడలోని క్రీడా ప్రాధికార సంస్థ ఆఫీసులో, ఆంధ్ర ప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవి నాయుడు సమక్షంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

## కత్తిపూడి గ్రామంలో మురళి రాజు గారు పర్యటన

**దూళ్ళ వారి ఒణీ ఫంక్షన్‌లో పాల్గొన్న వైయస్సార్సీపీ నాయకులు**


**అన్నవరం జూన్ 29 ప్రజాజ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** శంఖవరం మండలానికి చెందిన కత్తిపూడి గ్రామంలో జరిగిన దూళ్ళ శివ కుమార్తె ఒణీ ఫంక్షన్‌లో ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మురళి రాజు మమేకమై పలుకుబడి పెంచారు. స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. పుట్టినరోజు, వివాహోత్సవం వంటి కుటుంబ వేడుకల్లో పాల్గొని ప్రజలకు దగ్గరై ఉండే స్వభావం ఆయనకు విశిష్టతనిచ్చిందని గ్రామస్థులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు అల్లి రాజబాబు, జిల్లా అధికార ప్రతినిధి ప్రభాకర్ రావు, వైస్ సర్పంచ్ తలపంటి తిరుపతి రావు, 12వ వార్డు నెంబర్ సభ్యుడు కొయ్య శీను, దూళ్ళ గోవిందు, తూపాటి దుర్గ, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు తదితర వైయస్సార్సీపీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నిస్వార్థ ప్రజా సేవకుడు బిజెపి నాయకుడు గుర్రం సూర్యనారాయణ

**బిజెపి రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక కోసం విజయవాడ కు బయలుదేరిన గుర్రం.సూర్యనారాయణ**

**గుర్రం సూర్యనారాయణ ఈసారి బిజెపి పార్టీలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుని**

**గా ఎన్నిక అయ్యే అవకాశం మెండుగా ఉన్నట్లు రాష్ట్ర నాయకత్వం చెబుతోంద...?**



**గుంతకల్లు జూన్ 29 (ప్రజా జ్యోతి):** నేడు విజయవాడలో బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక కోసం జరిగే ఓటింగ్ కోసం గుంతకల్లు పట్టణానికి చెందిన గుర్రం సూర్యనారాయ ణ ఆదివారం రాత్రి విజయవా డకు బయలుదేరారు.ఈసారి గుర్రం సూర్యనారాయణకు బిజెపి రాష్ట్ర పార్టీలో రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికయ్యా అవకాశం ఉండగా ఉన్నట్లు రాష్ట్ర నాయకత్వం చెబుతున్నది..? గుర్రం సూర్యనారాయణ 1998 లో బిజెపి పార్టీలో చేరిన అనతికాలములోనే గుంతకల్లు మండల (రూరల్) అధ్యక్షులుగా,జిల్లా అధ్యక్షులు పొత్తూరు వెంకటరమణప్ప వేశారు.తదుపరి గుత్తి అసెంబ్లీ ఇంచార్జ్ గా పనిచేసి,అనంత పురం జిల్లాలో 7 మునిసిపాలి టీల ఇంచార్జ్ గా పనిచేసి, 1999 లో గుంతకల్లు మునిసిపల్ కౌన్సిలర్ గా మొదటి భాజపా కౌన్సిలర్ గా ఆచారమ్మ కొట్టాల కు పోటీ చేసి గెలిచారు. మరియు కిషన్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భాజపా స్టేట్ కౌన్సిల్ మెంబెర్ గా ఎందుక య్యారు. అప్పటినుంచి పార్టీలో నిరంతరం కష్టపడు తూ గుంతకల్లు నియోజకవర్గం 2014 ఎలక్షన్ లలో బావిగడ్డ .. వెంకటరామయ్య బిజెపి ఎమ్మెల్యే గా పోటీ చేసిన విషయం తెలిసిందే. అప్పుడు పార్టీలో చురుకుగా పనిచేశారు. రైల్వే జోన్ విషయంలో,టాక్స్ పేయర్స్ అసోసియేషన్ కన్వీనర్గా పనిచేసిన అనుభవం,అలాగే ఎడారి నివారణ ఉద్యమ కమిటీ కన్వీనర్ గా కూడా పనిచేశారు. అటుపిమ్మట పార్టీలో డిస్ట్రిక్ట్ లేబర్ సెల్ అధ్యక్షులుగా,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పార్టీలో నిరంతరం కష్టపడుతూ 2024 ఎన్నికలలో కూటమి ప్రభుత్వం గెలుపు కోసం తన వంతు కృషి చేస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన కేంద్ర పథకాలు రాష్ట్ర పథకాలు ప్రజలకు తెలియజేస్తూ, ప్రజలలో నిస్వార్థ సేవకుడుగా, నాయకుడుగా ప్రజల మన్నలు పొందుతున్నాడు. ఇతని సేవలను గుర్తించి ఈసారి బిజెపి రాష్ట్ర పార్టీలో రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నిక అయ్యా అవకాశం ఉన్నట్లు రాష్ట్ర నాయకత్వం అనుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# మానవతా సేవా సంస్థ సేవలు ప్రశంసనీయమయ్యాయి:

తాంద్ర సాంబశివరావు

**బాపట్ల జూన్29 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల పట్టణం కొత్త బస్టాండ్ సమీపంలోని ఎకో హౌస్ కాంప్లెక్స్‌లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించిన యోగా గురువుల సన్మానసభలో ప్రముఖ కార్డియాలజిస్టు డా. జంద్యాల రవి (క్యాలిఫోర్నియా), జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. పురుషోత్తమ్‌తో పాటు ముఖ్య అతిథిగా మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాంద్ర సాంబశివరావు పాల్గొన్నారు. సభలో మాట్లాడిన తాంద్ర, సంస్థ చిన్నకాలంలోనే జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది అని ప్రశంసించారు. యోగా విస్తరణలో కీలకపాత్ర వహించిన గురువులు అల్లాడి రవి కుమార్, ధూళిపాళ్ల శైలజలకు దుస్తులు, పుష్పగుచ్ఛాలతో సన్మానం చేశారు. విద్యలో ప్రతిభ చూపుతున్న పేద విద్యార్థిని సజ్జా నందు భవానికి ఆస్ట్రేలియా ప్రవాస భారతీయురాలు ముత్తవరపు హిమబిందు పంపిన రూ. 50,000 ఆర్థిక



సహాయాన్ని డీఈఓ పురుషోత్తం చేతులమీదుగా అందజేశారు. అనంతరం సంస్థ సేవలకు గాను తాంద్ర సాంబశివరావు, డీఈఓ పురుషోత్తంను కూడా ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డా. బి. శరత్ బోస్‌తో పాటు వంకాయలపాటి హరిబాబు, హరి ప్రసాద్, గురజాల శ్రీనివాసరావు, సూరిబాబు, ఇతర మాజీ సైనికులు పాల్గొన్నారు.

# జీవనశైలిని మార్చుకుంటేనే ఆరోగ్యం సాధ్యం

డా. రవి జంధ్యాల

**బాపట్ల జూన్ 29 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రపంచవ్యాప్తంగా మధుమేహం మరియు హృద్రోగాల కేసులు పెరుగుతున్నా, మన దేశంలో ఇవి మరింత వేగంగా వ్యాపిస్తున్నాయని అమెరికాలో సేవలందిస్తున్న ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ రవి జంధ్యాల పేర్కొన్నారు. ఆదివారం బాపట్ల ఈకో ఆసుపత్రి ఆవరణలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మరియు మహిళా సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య అవగాహన సదస్సులో ఆయన ముఖ్యవక్తగా మాట్లాడారు. మనదేశంలో సుమారు 20 శాతం ప్రజలు మధుమేహంతో బాధపడుతున్నారని పేర్కొన్న డాక్టర్ రవి, ఈ వ్యాధుల నివారణకు ముఖ్యంగా జీవనశైలిలో మార్పులు అవసరమని స్పష్టం చేశారు. తగినంత నిద్ర, వ్యాయామం, మితాహారం, మానసిక ప్రశాంతత ఉన్నపుడే మన ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. శరీరం, మనస్సు సమన్వయంతో పనిచేసినపుడే సమగ్ర ఆరోగ్యం సిద్ధించగలదు,అని వివరించారు. ఈ కార్యక్రమానికి



మానవతా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ డాక్టర్ బి. శరత్ బోస్ అధ్యక్షత వహించగా, సంస్థ అధ్యక్షులు పంగులూరి హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు వంకాయలపాటి హరిబాబు, ఆత్మీయ సహకార అధ్యక్షులు కరణం రవీంద్ర, ట్రెజరర్ కేశవులు, మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు, యోగా గురువులు దూళిపాల శైలజ, అల్లాడి రవికుమార్, తోట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా డాక్టర్ రవి జంధ్యాలని శాలువాతో, పూలదండలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం ప్రజలలో ఆరోగ్య పట్ల అవగాహన పెంచడంలో మరుపురాని మైలురాయిగా నిలిచింది.

# సుపరిపాలనలో తొలి అడుగు

ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో పాల్గొన్న
బాపట్ల నియోజకవర్గ నాయకులు

**బాపట్ల జూన్ 29 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** మంగళగిరిలోని జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టీడీపీ అనే నినాదంతో ప్రారంభించిన ప్రత్యేక కార్యక్రమానికి ప్రముఖుల హాజరుతో రంభరంగా జరిగింది. ఈ సమావేశంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ నేతలతో మాట్లాడుతూ, గత ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసే దిశగా ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, సంస్థాగత నిర్మాణం, ప్రజలతో నిత్యం సంబంధం పెంచుకోవడం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఇంటింటికీ వెళ్లే ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం



అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలితాలు ప్రజలకు నేరుగా చేరేలా చేయడమే లక్ష్యమని నేతలు పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకులు పార్టీ సిద్ధాంతాలను చైతన్యవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుని, భవిష్యత్తు రాజకీయ దిశను స్పష్టంగా సూచించారు.

# టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా





**అన్నవరం జూన్ 29 ప్రజాజ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం, టీడీపీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్?ఛార్జులు హాజరైన ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ నేతలను ఉద్దేశించి పార్టీ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. జూలై 2వ తేదీ నుంచి ప్రారంభించనున్న “సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటి ప్రచారం” కార్యక్రమంపై వివరాలు వెల్లడించిన సీఎం, గత సంవత్సరం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రాష్ట్ర అభివృద్ధి కోసం చేపట్టిన పలు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా నేతలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ భవిష్యత్తు వ్యూహరచన, సంస్థాగత నిర్మాణం, ప్రజా సమస్యల సేకరణ, వాటి పరిష్కార మార్గాలు, ప్రతిపక్షాల విమర్శలకు సమర్థవంతంగా స్పందించాల్సిన తీరుపై కూడా ముఖ్యమంత్రి స్పష్టమైన మార్గదర్శనం చేశారు. ప్రజలకు ప్రభుత్వ పనితీరును చాటి చెప్పేలా ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి విజ్ఞప్తి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశం మొత్తానికి కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపేలా నాయకుల సందేశాలు ఉండటం గమనార్హం.

## విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి అనంతగిరి మండల వాసులు పత్రికల ముఖంగా విన్నపం.

**అనంతగిరి జూన్ 29. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం గడుస్తున్న ఇంతవరకు క్రింద స్థాయి ఉద్యోగులుమొదలుకొని మండల స్థాయి అధికారుల వరకుఏఒక్కరువారివారి పనితీరులు మార్చుకోలేదు ఏ ప్రభుత్వం అయితే ఏంటి లే.మాకునచ్చినట్లు ఉద్యోగాలు చేస్తాం.శాసిస్తం ఆశిస్తాం మా ఉద్యోగం. మా ఇష్టం అనేరీతిలో అనంతగిరి మండల ఉద్యోగులు తీరుస్పష్టంగా కనబడుతుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని చెప్పక తప్పదు. 24.గ్రామపంచాయతీలు సుమారు 50.వేల మంది జనాభాకుతగ్గట్టు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో జరిగినట్టులేవు.ముఖ్యంగా గిరిజన గ్రామాలలో గిరిజనులు తరచూ వ్యాధులు బారిన పడి వైద్యమందక మృత్యువాత పడుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. కొన్ని గ్రామాలకు రహదారుల సౌకర్యాలు.మంచినీటి. విద్యుత్ విద్యా వంటి ముఖ్యమైన సౌకర్యాలు కల్పించడంలో అధికారులు శ్రద్ధ చూపించకపోవడం తగిన నిధులు మంజూరు చేయకపోవడం వంటి కారణాల వలన.నేటికీ గిరిజనులు సతమతంలో ఉన్నారు. గిరిజన పాలకులు ఉన్నప్పటికీ గిరిజన సమస్యల మీదపోరాడి ప్రశ్నించేనాధుడు లేకుండా పోయాడు కుల రిజర్వేషన్లు ప్రకారం ఎన్నికలలో పోటీ చేయడం తప్ప సమస్యల మీద పోటీపడే నాయకుడు గిరిజన ప్రాంతంలో కరువయ్యారు ఒకపక్క ఇలా ఉంటే.మరోపక్క అధికారులు ఇష్టం వచ్చినట్లు రోజువారి ఉద్యోగం చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఇక్కడ పనిచేస్తున్న అధికారులు ప్రభుత్వ అధికారులు కాదు. వైసిపి పార్టీ అధికారులు వైసిపి నాయకులు చెప్పిందే వేదం. అందుకే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కుమండల వాసులుగా పత్రికల ముఖంగా మా యొక్క గోడును విన్నవించుకుంటున్నాము. మండల సమస్యల మీద అరకు నియ?

## మహా న్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయం పై దాడిని ఖండించిన మీడియా ప్రతినిధులు



**బద్వేల్ జూన్ 29 (ప్రజా జ్యోతి న్యూస్)** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని మహా న్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తూ బద్వేల్ పట్టణంలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు, దాడి చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు బద్వేల్ పోలీస్ స్టేషన్‌ను చేరుకొని ఎస్ఐ సత్యనారాయణకు మెమోరాండం అందజేశారు. ఈ ర్యాలీలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు తక్షణమే ఆపండి


ట్రూ ఆఫ్ చార్జీలు,ఇంధన సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ ఇంటింటికి పోస్టర్లను అంటించిన సిపిఎం నాయకులు



**బద్వేల్ జూన్ 29 (ప్రజా జ్యోతి న్యూస్)** ఆదివారం నాడు స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం సుమిత్రానగర్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే ఆపాలని సిపిఎం రాష్ట్ర కమిటీ ముద్రించిన పోస్టర్లను ఇంటింటికి వెళ్లి అంటించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి నేతలు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, స్మార్ట్ మీటర్లు బిగించబోమని ఇచ్చిన హామీ అమలుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. లోకేష్ పాదయాత్రలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని ఇచ్చిన పిలుపును మరిచిపోయారా అని ఆయన ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలపై రెండుసార్లు విద్యుత్ ఛార్జీల భారం దాదాపు రూ.15,454 కోట్లు మోపారని,ఇది దుర్మార్గమని,సెకి ఒప్పందాన్ని రద్దు చేయడానికి అవసరమైన క్లాజు ఉన్నదని విద్యుత్ రంగ నిపుణులు చెబుతున్నా దాన్ని పరిగణలోకి తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలని, సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలని, టైమ్ ఆఫ్ డే విధానాన్ని ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ షరీఫ్, శాఖ కార్యదర్శులు షేక్ ఆదిల్, ముదమాల ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డిని గజమాలతో ఘనంగా సన్మానించిన వైకాపా బీసీ సెల్ మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు



**గుంతకల్లు జూన్ 29 (ప్రజా జ్యోతి):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు మండలం బీసీ సెల్ మండల అధ్యక్షుడు గా నెలగొండ గుడిసి వాల్మీకి అశోక్,ఉపాధ్యక్షులుగా హిమాపురం రాజన్న ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం గుంతకల్లు నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై.వెంకట రామి రెడ్డీని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి గజమాల తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ గుంతకల్లు నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ పాటిల్ జయరామిరెడ్డి, నెలగొండ గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పేదఎత్తున పాల్గొన్నారు.

# అమ్మకు అన్నం పెట్టనోడు, పినతల్లికి బంగారు గాజులు చేపిస్తాడా..

## తల్లికి చెల్లికే న్యాయం చేయని వాళ్ళు... అభినవ కర్ణుడు పవన్ కళ్యాణ్ గురించా మాట్లాడేది...
## వాసగిరి మణికంఠ కుటుంబ సభ్యులతో గుడికి వెళ్లడాన్ని కూడా రాజకీయం చేస్తున్నారు...
## ఇక్కడే అర్థమవుతుంది గుంతకల్ వైసీపీ నాయకుల దిగజారుడు రాజకీయం...
## విధానపరంగా కాకుండా ప్రతిసారి మా నాయకులను వ్యక్తిగతంగా మాట్లాడితే...
## మీ నాయకుల వ్యక్తిగత బాగోతాలు కూడా ఆధారాలతో సహా బయట పెడతాం ఖబర్దార్...



**గుంతకల్లు జూన్ 29 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని కసాపురం రోడ్డు వాసగిరి మణికంఠ జనసేన పార్టీ క్యాంపు కార్యాలయంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్ అధ్యక్షతన జనసేన శ్రేణులు మాట్లాడుతూ భారతదేశ రాజకీయ చరిత్రలో ఏ నాయకుడు చేయనటువంటి అభివృద్ధి సంస్కరణలను తన కష్టార్జితాన్ని 9.6 కోట్లు ఉపముఖ్యమంత్రిగా బాధ్యత లు తీసుకున్న ఏడాదిలోపే ప్రజల కష్టాల కోసం సాయం చేసిన గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ అని, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న ఏడాదిలోపు ఒకే రోజు 12 వేల గ్రామసభలు నిర్వహించి ప్రపంచ రికార్డు నెలకొల్పిన ఘనత పవన్ కళ్యాణ్ ది.గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో వేసిన రోడ్లు,కాలువలు ,గోకులాలు, నీటి తొట్టెలు అంతకు రెండు మూడు రెట్లు ఎక్కువ కేవలం ఏడాదిలో పూర్తి చేసిన ఘనత పవన్ కళ్యాణ్ ది.అటవీ ఏనుగుల వల్ల పంట నష్టం ప్రాణ నష్టం అరికట్టడం కోసం కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో కుంకి ఏనుగులు తీసుకొచ్చి వాటి శాశ్వత పరిష్కారానికి ఒక ఏడాదిలోపు మార్గం చూపించిన ఘనత మన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ది.గుంతకల్లు వైసీపీ చోటా మరియు ఆల్ పార్టీస్ నాయకులకు తెలియదేమో ప్రోటోకాల్ అంట,గుడికి పోతే గుడి మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభాలతో స్వాగతం పలికి దేవుని మందిరం దగ్గరకు తీసుకుపోయి మరల దర్శనం చేయించి తిరిగి వారికి గుడి బయట వరకు విడిచి వెళతారు దాన్ని ప్రోటోకాల్ అంటారు. మాకు తెలిసి.... వేద పండితులు అక్కడ ఎవరు కనబడలేదు.. వేద పండితులకి... గుడి పూజారు లకి తేడా తెలియని నువ్వు ఏదో నాయకునిగా ఎలా చలామణి అవుతున్నావో మాకు అర్థం కావడం లేదు... మీ వైసీపీ పార్టీ వాళ్లు నిర్వహించే ప్రెస్ మీట్ లకి మరియు పార్టీ కార్యక్రమాలకు మీ సీనియర్ నాయకులు ఎంతమంది హాజరవుతు న్నారు, ఎంతమంది ఎన్నిసార్లు వస్తున్నారో మాకు అన్ని తెలుసు మా పార్టీలో వేలు పెట్టి చూసుకోకండి... మీ అహంకారంతో,గత మీ ప్రభుత్వంలో పామిడి బహిరంగ సభలో (ఒక బీసీ మహిళకు) జరిగిన అన్యాయాన్ని రాష్ట్రమంతా చూసింది... దానివల్ల గత ఎలక్షన్లో భారీగా మూల్యం కూడా చెల్లించుకు న్నారు... మీరా మాకు నీతులు చెప్పేది... మా జిల్లా, రాష్ట్ర నాయకులకు తెలుసు మా పార్టీ అంతర్గత విషయాలు కష్టకాలంలో ఎవరు పనిచేశా రు,ఎవరు పనిచేయలేదు, ప్రస్తుతం ఎవరు పని చేస్తున్నారు అని... మీ లాంటివారు కంప్లైంట్లు, విమర్శలు ఎన్ని చేసినా వాసగిరి మణికంఠ సేవ గుణం, నీతి,నిజాయితీ పార్టీ పట్ల నిబద్ధత గురించి ప్రజలకు, పార్టీకి మా అధినాయకత్వా నికి స్పష్టంగా తెలుసు గనుకనే ఆయనను జిల్లా కార్యదర్శి గాను మరియు నియోజకవర్గ బాధ్యుడిగా ప్రోత్సహించి నిలబెట్టింది.కూటమి ప్రభుత్వము ఏం చేయాలో ఏం చేయకూడదు కూడా అన్నీ తెలుసు... కొంపదీసి మీరు లాస్ట్ ఎలక్షన్స్ లో 175 అసెంబ్లీలో గెలిచారు అనుకుంటున్నావేమో కాదు బాబు... మొన్న మీకే 11 ప్రజలు ఇచ్చింది.ఇకనైనా కాస్త బుద్ధిగా ఉండండి..ఇంకా ఎలక్షన్లో పోటీ అంటావా మా నాయకుడిని ఎమ్మెల్యేగా గెలవలేదు,గెలవలేదు అని మీరే డిప్యూటీ సీఎం ను చేశారు...భవిష్యత్తులో దేవుడు,ప్రజల ఆశీర్వాదం ఉంటే ఎవరు ఏ స్థాయిలో ఉంటారో... రాబోయే స్థానిక సమరంలో తేల్చుకుందాం... తొందరపడి ఆవేశంగా మాట్లాడి నోరు జారవద్దు ఇంకా ముందుంది ముసళ్ళ పండగ... ధోని ముక్కల రోడ్ లో మీరు చేసిన అవినీతి భాగోతం త్వరలోనే నిరూపించి స్థానిక శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో పేదలకు పట్టాల పంచుతాం... కాదనే వాళ్ళు బహిరంగ చర్చ కి రండి సవాల్ విసురుతున్నాం... సూపర్ సిక్స్ లాంటి కార్యక్రమాలు మీ పార్టీ వాళ్లు జరగకూడదు అని కంకణం కట్టుకున్న ప్రజల ఆశీర్వాదంతో జరిపే తీరుతాం. అన్ని చూస్తూ ఉండండి గడిచింది సంవత్సరమే. మొదటి సంవత్సరానికి ఎన్ని చేయాలో అంతకు రెట్టింపు చేశాము మిగతా నాలుగు సంవత్సరాలలో మీరు ఊహిం చని స్థాయిలో సంక్షేమం,అభి వృద్ధి చేసి ప్రజల ఆశీర్వాదం చొరగుంటాం... మీరు బాధప డొద్దండి...మాకు అర్థమైంది మీ బాధ... కాలం అన్నింటికీ త్వరలోనే సమాధానం చెబుతుంది అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, గుంతకల్లు నియోజకవర్గం చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్,సీనియర్ నాయకులు కసాపురం నందా, కథల వీధి అంజి,గాజుల రాఘవేంద్ర ,అమర్, విజయ్ కుమార్,పర్శ,తేజ,లారెన్స్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# విద్య ఉపాధి నిరుద్యోగం పై పోరాటమే డివైఎఫ్ఐ లక్ష్యం

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్**

**డివైఎఫ్ఐ ప్రాంతీయ నూతన కమిటీ ఎన్నిక**




**ప్రజా జ్యోతి పత్తికొండ** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డీవైఎఫ్ఐ పత్తికొండ ప్రాంతీయ నూతన కమిటీ ని పత్తికొండ పట్టణంలోని కుమ్మరి వీధిలో ఉన్న నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎర్రగుడి ఈశ్వర్ రెడ్డి భవనం నందు ఆదివారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, సిఐటియు నాయకులు రవిచంద్ర, హాజరయ్యారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్, మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఒక నిర్దిష్ట ప్రాంతంలోని స్థానిక సమస్యలతో ప్రతిధ్వనించే ఉద్యమాలను పెంపొందించడంపై డివైఎఫ్ఐ దృష్టి సారిస్తుందని ఆయన అన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో పేద మధ్యతరగతి నివసించే ప్రాంతాల్లో ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు కనీసం సిమెంట్ రోడ్లు కూడా వేయని పరిస్థితులు నెలకొన్నాయని ధనిక వర్గాలకు చెందిన కాలనీలలో మాత్రమే సిసి రోడ్లను వేసి వాటిని భూతద్దంలో చూపించడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా రోజువారి కూలీలకు కనీసం ఎప్పటికప్పుడు వేతనాలు చెల్లించకుండా ఎంతో ఇబ్బందులకు గురి చేస్తూ వారి ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడం తో పాటు వారికి పని దినాలను కూడా చూపించలేని దుర్భర పరిస్థితిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి విధానాలు అనుసరిస్తున్నాయని ఆయన అన్నారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకున్న దుగ్గెన్న, రవి, మాట్లాడుతూ స్థానిక సమస్యలపై పోరాడడానికి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎప్పటికీ సిద్ధంగా ఉంటామని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువత ముందుండి పోరాటం చేస్తుందని ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పెద్దకాశి, రమేష్, సిఐటియు నాయకులు డి గోపాల్, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గంగన్న, రంగారెడ్డి, పాల్గొన్నారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ప్రకటించారు. డివైఎఫ్ఐ నూతన కమిటీ డివైఎఫ్ఐ ప్రాంతీయ అధ్యక్షులుగా దూదేకొండ దుగ్గన్న, కార్యదర్శిగా మద్దికేర రవి, ఉపాధ్యక్షులుగా రాజాశేఖర్, సహాయ కార్యదర్శిగా అశోక్, ఉపాధ్యక్షులు జాకీర్, పెద్ద హెూల్సే బాలకృష్ణ, కమిటీ సభ్యులు నరసింహ హరి, నీలకంఠ, అల్లిపిర, రంగస్వామి, బాలు, చిన్నహుల్తి జయప్రకాశ్ రెడ్డి, హెూసూరు హనుమప్ప, రంగస్వామి, రాజశేఖర్, ఉపేంద్ర, బాలరాజు, అశోక్, జాకీర్, సత్యాలను ఎన్నుకున్నారు.

## 'మనుస్మృతి' పేరుతో మహిళల హక్కులను హరించే కుట్ర.. మండిపడిన మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు

కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తోందని, మహిళా హక్కులను హరించేందుకు కుట్ర పన్నుతోందని తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి విమర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే ఘోర ప్రయత్నం జరుగుతోందని ఆమె అన్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్టుగా బీజేపీ వాళ్ళకి రాజ్యాంగం కాదు, మనుస్మృతి కావాలి. మహిళల హక్కులను తొలగించే ప్రయత్నమే ఇది. ఈ మధ్య ఆరెస్సెస్ నేత దత్తాత్రేయ హెూసబాలే 'సోషలిస్ట్', 'సెక్యులర్' అనే పదాలను రాజ్యాంగ ప్రవేశిక నుంచి తొలగించాలంటూ చేసిన వ్యాఖ్యలను తేలికగా తీసుకోవడానికి లేదు. ఎందుకంటే.. బీజేపీది భయంకరమైన భావజాలం అని రేఖ పేర్కొన్నారు. అంతేకాదు మనుస్మృతిలో మహిళల పరిస్థితి ఎలా ఉండేదో వివరించారు రేఖ. అమ్మాయిలను చదువుకోవడానికి అనుమతించేవారు కాదని, ఆస్తి మీద హక్కు లేదని,. వింతతువులకు పెళ్లి చేయడంపై నిషేధం ఉండేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అమ్మాయిలు ప్రేమ వివాహం చేసుకోవడం.. ఉద్యోగం చేయడం, స్వేచ్ఛగా జీవించడం వంటి వాటిని మనువాదులు నేరంగా పరిగణించేవాళ్లని రేఖ తెలిపారు.

**డిమాండ్లు ఇవే**

రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛను కల్పించిందని రేఖ అన్నారు. ఆర్టికల్ 14: సమానత్వం, ఆర్టికల్ 15: లింగ వివక్షను నిషేధించడం, ఆర్టికల్ 16 : సమాన ఉద్యోగ అవకాశాలు, ఆర్టికల్ 21: వ్యక్తిగత గౌరవం, స్వేచ్ఛతో జీవించే హక్కును రాజ్యాంగం మనకు ప్రసాదించిందని ఆమె వెల్లడించారు.

ఈ సందర్భంగా ఆమె కొన్ని డిమాండ్లు బీజేపీ ముందుంచారు. అవేంటంటే.. మహిళలకు రాజ్యాంగ హక్కులకు పూర్తి రక్షణ ఇవ్వాలి.

రాజ్యంగా ప్రవేశికలోని "సోషలిస్టు", "సెక్యులర్" పదాలను తొలగించకూడదని ఆమె బీజేపీని డిమాండ్ చేశారు. అంతేకాదు ప్రతి మహిళా తన హక్కుల కోసం మాట్లాడాలి. యువత రాజ్యాంగం మీద అవగాహన పెంచుకోవాలి. బీజేపీ ప్రోత్సహిస్తున్న మతపరమైన భావజాలాన్ని అడ్డుకోవాలి అంటే రేఖ పిలుపునిచ్చారు.

## ఇక మీసేవలో ఇసుక బుకింగ్

**అదిలాబాద్ :** ఇసుక సరఫరా విధానంపై తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. మీసేవా కేంద్రాల్లో బుకింగ్ చేసుకునే విధానాన్ని ప్రారంభించింది. వినియోగదారులు తమకు కావాల్సిన ఇసుకను నచ్చిన స్టాక్‌యార్డ్ నుంచి బుకింగ్ చేసుకోవచ్చు.రాష్ట్ర ప్రజలకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. మీసేవలో ఇసుక బుకింగ్ చేసుకునే విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అంటే ఇసుక అవసరం ఉన్న వాళ్లు? నేరుగా మీసేవ కేంద్రాలను సందర్శించవచ్చు. ప్రాథమిక వివరాలతో సులభంగా బుకింగ్ చేసుకోవచ్చు.ఈ కొత్త విధానం ద్వారా సులభంగా నమోదు చేసుకోవచ్చు. ప్రజలు వారి సమీపంలోని మీసేవ కేంద్రాన్ని సందర్శించారు. మొబైల్ నంబర్ తప్పనిసరిగా ఉండాలి.

## ఫోర్త్ ఎస్టేట్ అయినా పత్రికా రంగంపై దాడి చేయడం దుర్మార్గం

**డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి**




**బద్వేల్ జూన్ 29 (ప్రజా జ్యోతి న్యూస్)** నిన్నటి రోజు హైదరాబాద్ నందు మహా న్యూస్ కార్యాలయం మీద టిఆర్ఎస్ పార్టీ దుండగులు చేసిన దాడిని హేయమైన చర్య గా,, ఈ దాడిని డిసిసి అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి తీవ్రంగా ఖండించారు, ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. పత్రికలు,న్యూస్ ఛానల్స్ జరుగుతున్న పరిణామలానే వార్తల రూపంలో ప్రజలకు తెలియజేప్పే భాధ్యత తీసుకుంటాయి, మహా న్యూస్ ముందునుంచి ప్రజల పక్షాన ఉంటూ వాస్తవలను వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తూ ఉంటుంది.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పీకల లోతుకు కురుకుపోయిన కెసిఆర్, కేటీఆర్ లు ప్రజల దృష్టి మరల్చేందుకే ఇలాంటి నీచమైన కార్యక్రమం చేపట్టారు, తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి గారు బేషజాలకు పోకుండా ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సిబిఐ కి అప్పగించి ఈ బిఆర్ఎస్ నాయకులను చట్ట ప్రకారం చర్య తీసుకో వలసిందిగా అభ్యర్థిస్తున్నాను దాడికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా సరే అరెస్ట్ చేసి కేసులు నమోదు చేసి,, కార్యాలయనికి జరిగిన నష్టాన్ని దాడిచేసిన వారినుంచే వసూలు చేసి జైల్లో వేసి పత్రికా స్వేచ్ఛ ను కాపాడాలని, మున్ముందు ఇలాంటి ఘటనలు జరగ కుండా కఠిన చర్యలు తీసుకోవలసిందిగా ఆమె కోరారు.

## ఘనంగా గురుపూజోత్సవం







**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:** గురుపౌర్ణమిని పురస్కరించుకుని వారం రోజుల ముందుగా పొందూరు మండల కేంద్రంలో దివ్య జీవన సంఘం భవనం ఆవరణంలో గురుపూజోత్సవం కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రిటైర్డు సి. ఐ నాళం పైడి రాజు , రిటైర్డు డి.ఎం.హెచ్. ఓ డాక్టర్ యస్ తిరుపతి రావు , జిల్లా ప్రచార ప్రముఖ శ్రీనివాస రావు అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆర్.ఎస్.ఎస్ సేవలను కొనియాడారు. ఆర్.ఎస్.ఎస్ ఏర్పడి 2025 నాటికి 100 సంవత్సరాలు పూర్తి కావడంతో నేడు ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. ఆర్.ఎస్.ఎస్ సిద్ధాంతాలను ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. సోదర భావంతో ఉండటం , హిందూ దేశభక్తిని పెంపొందించడం , భారతీయ సంస్కృతిని పరిరక్షించడం ,సనాతన ధర్మాన్ని కాపాడటం వంటి సిద్ధాంతాలతో భారతదేశంలో హిందువులు ఒక మంచి స్థానంలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వయం సేవకులు లాయర్ రంగారావు , రిటైర్డు వార్డెన్ మాడుగుల కృష్ణారావు , రామారావు మాష్టారూ ,బుజ్జి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ తో కలిసి తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంజుల వెంకటేష్

**గుంతకల్లు జూన్ 29 (ప్రజా జ్యోతి):** పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆదివారం జగద్గురు శంకరాచార్య హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీతో కలిసి భువనేశ్వరి నిలయం ట్రస్ట్ మంజుల వెంకటేష్ స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యారణ్య భారతి స్వామీజీకి ఆలయ అధికారులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మంజుల వెంకటేష్ మాట్లాడుతూ నా గురువు శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ మహిమాన్వితత్యం మరియు మార్గనిర్దేశనం నాకు ఆధ్యాత్మి క ప్రయాణంలో అద్భుతమైన వెలుగులతో మార్గదర్శకంగా నింపారు. తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య అనుగ్రహం మనందరిని శాంతి ప్రేమ మరియు భక్తితో నిండి ఉన్న మార్గంలో నింపాలని భగవంతుని కోరుకున్నట్లు మంజుల వెంకటేష్ తెలిపారు.

## వైసీపీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తా

**వైసిపి రైతు విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి**



**ప్రజా జ్యోతి తుగ్గలి** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు, వైఎస్ఆర్సిపి రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం వైకాపా రాయలసీమ ఇన్చార్జి ,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ను పూర్వకంగా శ్రీనివాస్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తల తో కలిసి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసినందుకు సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఐటి విభాగపు అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## మంగళగిరిలో నిర్వహించిన టీడీపీ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో పాల్గొన్న

**రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్రలి**



**ప్రజా జ్యోతి తుగ్గలి** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో, మంగళగిరి రాష్ట్ర టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో సహచర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులతో కలసి పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర




# మంచు విష్ణు కన్నప్ప.. రెండు రోజుల్లో ఎన్ని కోట్లంటే?

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా థియేటర్లలోకి వచ్చిన కన్నప్ప బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తోంది. తొలి రోజే పాజిటివ్ టాక్ రావడంతో వసూళ్లపరంగా రాణిస్తోంది. మొదటి రోజు రూ. 9.35 కోట్ల నికర వసూళ్లు సాధించింది. అయితే రెండో రోజు రూ.7 కోట్లకు పైగా రాబట్టినట్లు తెలుస్తోంది. దీంతో రెండు రోజుల్లో కలిపి ఇండియా వ్యాప్తంగా రూ. 16.35 కోట్ల నెట్ కలెక్షన్స్ వసూలు చేసినట్లు సమాచారం. కాగా.. ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో నటించారు. కాగా.. ఈ సినిమాకు బాలీవుడ్ డైరెక్టర్ ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. రాబోయే రోజుల్లోనూ ఇదే జోరు కొనసాగితే విష్ణు మంచు కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా కన్నప్ప నిలవనుంది. గతంలో మంచు విష్ణు చిత్రాలైన జిన్నా, మోసగాళ్లు సినిమాలకు చాలా తక్కువ వసూళ్లు వచ్చాయి. ఈ సినిమాలో ప్రభాస్ రుద్ర పాత్రలో మెప్పించగా.. మంచు విష్ణు తిన్నడు పాత్రలో ఆకట్టుకున్నారు. ఈ మూవీలో విష్ణు సరసన ప్రీతి ముకుందన్ కనిపించింది. అంతేకాకుండా మోహన్ బాబు, అర్పిత్ రంకా, బ్రహ్మానందం, బ్రహ్మాజీ, శివ బాలాజీ, కౌశల్ మంద, రాహుల్ మాధవ్, దేవరాజ్, ముఖేష్ రిషి, రఘు బాబు, మధు కీలక పాత్రల్లో నటించారు.

# ఆ సినిమాతో మొదలు కానున్న రవితేజ మల్టీ ప్లెక్స్.. ఫ్యాన్స్ వెయిటింగ్




స్టార్ హీరోలు మల్టీప్లెక్స్ బిజినెస్‌లలోకి వస్తుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఏషియన్ సునీల్ టాలీవుడ్ హీరోలందరితోనూ మల్టీ ప్లెక్సులను కట్టించేస్తున్న నేపథ్యంలో ఆ థియేటర్స్‌కి గిరాకి బాగానే ఉంటుంది. ఏఎంబీతో ఏషియన్ –మహేష్ బాబు ప్రయాణం మొదలైంది. ఆ తరువాత బన్నీతో కలిసి ట్రిబుల్ ఏ థియేటర్ ఏర్పాటు చేశారు. ఈ థియేటర్‌లో కూడా సందడి బాగానే ఉంటుంది. ఇప్పుడు వెంకీమామ, రవితేజలు కూడా మల్టీప్లెక్సులను కట్టించేసుకుంటున్నారు. ఇక విజయ్ దేవరకొండతో ఏవీడీ సినిమాస్ ను నిర్మించగా, దీనికి ప్రేక్షకులు బాగానే వస్తున్నారు. అయితే కొన్ని నెలల క్రితం మాస్ మహారాజా రవితేజతో కలిసి ఏసియన్ సంస్థ ఓ మల్టీప్లెక్స్ నిర్మాణాన్ని ప్రకటించింది. హైదరాబాద్ శివారు వనస్థలిపురం ప్రాంతంలో ఈ మల్టీప్లెక్స్ నిర్మాణం పూర్తి స్థాయిలో ముగింపు దశకు చేరుకుంది. ఇంటీరియర్ వర్క్ ప్రస్తుతం జరుగుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, జూలైలో ఈ మల్టీప్లెక్స్‌ను గ్రాండ్‌గా ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మల్టీప్లెక్స్ ప్రారంభోత్సవాన్ని పవన్ కళ్యాణ్ నటించిన హరి హర వీరమల్లుతో ప్రారంభించాలని అనుకుంటున్నారట.. ఈ చిత్రం జూలై 24న విడుదల కానుంది. అదే రోజున రవితేజ మల్టీప్లెక్స్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావలసి ఉంది. ఈ మల్టీప్లెక్స్‌ను అత్యాధునిక సాంకేతికతతో రూపొందించారు. 57 అడుగుల వెడల్పుతో భారీ స్క్రీన్, డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్, సినిమా ప్రేమికులకు కొత్త అనుభూతిని అందించే విధంగా సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.ఇప్పటికే టెస్టింగ్ ప్రక్రియ పలు దఫాలు పూర్తయినట్టు తెలుస్తుంది. త్వరలో టాలీవుడ్ ప్రముఖులతో గ్రాండ్ ఓపెనింగ్ నిర్వహించబోతున్నట్లు టాక్ నడుస్తుంది.. ఇటీవల మల్టీప్లెక్స్‌లకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో, రవితేజ మల్టీప్లెక్స్‌కు కూడా ప్రేక్షకాదరణ బాగానే ఉంటుందని భావిస్తున్నారు. మొత్తానికి జూలైలో రవితేజ మల్టీప్లెక్స్ ప్రారంభం, హరి హర వీరమల్లు విడుదల.. ఈ రెండూ కలిపి టాలీవుడ్ ప్రేక్షకులకు ఓ స్పెషల్ ఫీస్ట్‌గా మారనుంది.

# ఓటీటీలో దూసుకెళ్తున్న తెలుగు క్రైమ్ డ్రామా!




చిన్న సినిమాలో ఓటీటీలో దూసుకెళ్తున్నాయి. థియేటర్స్‌లో అంతగా ఆకట్టుకోలేకపోయినా.. ఓటీటీలో మాత్ర సూపర్ హిట్‌గా నిలుస్తున్నాయి. ఆ లిస్ట్‌లోకి ఇప్పుడు 23 మూవీ కూడా చేరింది. మల్లేశం'ఫేం రాజ్ రాచకొండ దర్శకత్వం వహించిన ఈ క్రైమ్ డ్రామా మే 16న థియేటర్స్‌లో విడుదలై ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ఇక రీసెంట్‌గా ఓటీటీలో విడుదలై మంచి వ్యూస్‌తో దూసుకెళ్తోంది. ఒకేసారి మూడు ఓటీటీల్లో ఈ చిత్రం ప్రీమియర్ అవుతోంది. అమెజాన్ ప్రైమ్‌తో పాటు ఆహా, ఈటీవీ విన్‌లోనూ ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతుంది. ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం ట్రెండింగ్‌లో ఉంది. అలాగే ఆహాలో ట్రెండింగ్ అవుతున్న టాప్ 10 సినిమాలో టాప్ 2 ప్లేస్‌లో ఈ చిత్రం ఉంది. 23 విషయానికొస్తే..1991లో చిలకలూరిపేటలో జరిగిన బస్సు దహనం సంఘటన ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. సాగర్(తేజ) ఓ పల్లెటూరిలో ఉంటాడు. లోన్ తీసుకుని ఇడ్లీ బండి పెట్టుకోవాలనేది కోరిక. కానీ అప్పు దొరకదు. పొగాకు కూలీ సుశీల(తన్మయి)ని ప్రేమిస్తుంటాడు. పెళ్లి కాకుండానే ఈమెకు ప్రెగ్నెన్సీ వస్తుంది. ఆమెని పెళ్లి చేసుకుని ప్రశాంతంగా జీవించాలంటే డబ్బు కావాలి. దీంతో తన ఫ్రెండ్ దాస్‌తో కలిసి బస్సు దోపిడీ చేయాలని అనుకుంటాడు. కానీ అది అమలు చేసే క్రమంలో ప్రయాణికులు తిరగబడతారు. అనుకోకుండా నిప్పంటుకుని 23 మంది సజీవ దహనం అయిపోతారు. తర్వాత ఏమైంది? కోర్టు ఏం తీర్పు ఇచ్చిందనేదే మిగతా స్టోరీ.

# ‘ఉస్తాద్ భగత్ సింగ్’ షూటింగ్ జోరు.. అన్నపూర్ణ స్టూడియోస్‌లో పవన్ కళ్యాణ్!

టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు దర్శకుడు హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం ‘ఉస్తాద్ భగత్ సింగ్’ గబ్బర్‌సింగ్ తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా రానుంటడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయాలకు విరామం ఇచ్చి సినిమాలను కంప్లీట్ చేస్తున్నాడు. ఇప్పటికే హరిహర వీరమల్లు, ఓజీ సినిమా షూటింగ్‌లను కంప్లీట్ చేసిన పవన్ ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్‌ని కూడా పూర్తి చేస్తున్నాడు. అయితే ఈ సినిమా షూటింగ్‌కి సంబంధించి ప్రస్తుతం ఒక అప్‌డేట్ వైరలవుతుంది. ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరుగుతున్నట్లు సమాచారం. పలు కీలక సన్నివేశాలను పవన్ కళ్యాణ్‌తో తెరకెక్కిస్తున్నాడు హరీశ్ శంకర్. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ సరసన యువ నటి శ్రీలీల సందడి చేయనుంది. ఈ సినిమాకు దర్శకుడు దశరథ్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. సాక్షి వైద్య, అశుతోష్ రానా, గౌతమి, నాగ మహేష్, టెంపర్ వంశీ, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. నవీన్ యెర్నేని, రవిశంకర్ ఈ భారీ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.



# ఫ్యాన్స్‌కు రష్మిక అదిరిపోయే ఆఫర్.. ఆ ఒక్కపని చేస్తే లుస్తానంటూ పోస్ట్



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న వరుస విజయాలతో దూసుకుపోతుంది. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ ముద్దుగుమ్మ తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో తోప్ హీరోయిన్ గా మారిపోయింది. చలో సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన రష్మిక తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత గీతగోవిందం సినిమాతో మరో హిట్ ను తన ఖాతాలో వేసుకుంది. ఇలా వరుసగా సినిమాలు చేస్తున్న క్రమంలోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన నటించే అవకాశం అందుకుంది. మహేష్ అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన సరిలేరు నీకెవ్వరూ సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది. ఆతర్వాత పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్ అయ్యింది. కేవలం తెలుగులోనే కాదు తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసి సక్సెస్ అయ్యింది రష్మిక.ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ బ్యూటీగా మారిపోయింది ఈ చిన్నది. రీసెంట్ గా కుబేర సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.. ఈ నేషనల్ క్రష్. అయితే రష్మికాకు ఉన్న ఫ్యాన్ బేస్ గురించి ప్రేత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రష్మికకు డై హార్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. అయితే రష్మికాను కలవాలని చాలా మంది అభిమానులు ఎదురుచూస్తుంటారు. తాజాగా తనను కలవడానికి ఓ క్రేజీ అఫర్ ఇచ్చింది రష్మిక. నేనే నేరుగా మీ వద్దకు వచ్చి కలుస్తాను అని చెబుతుంది ఈ చిన్నది. తాను వచ్చి కలవాలంటే తాను చెప్పిన పని చేయాలి అని అంటుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com